



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 66, పేజీలు - 08

గురువారం, జులై 4, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## విభజన సమస్యల పరిష్కారం
# అంత సులువా.?
### - చంద్రబాబు, రేవంత్ భేటీతో లాభమేంటి.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం అవుతున్నారు. ఆరో తేదీన మధ్యాహ్నం ప్రజాభవన్‌లో సమావేశం జరగనుంది. రెండు రాష్ట్రాల ఉన్నతాధికారులు, కీలక మంత్రుల సమక్షంలో ఈ సమావేశం జరుగుతుంది. ఇప్పటికే రెండు రాష్ట్రాల ఉన్నతాధికారులు పరిష్కరించుకోవాల్సిన సమస్యలపై ఓ జాబితా సిద్ధం చేసుకున్నారు. అయితే ఇవన్నీ పదేళ్లుగా పరిష్కారం కాని సమస్యలే. మొదటి ఐదేళ్లు రాజ్ భవన్ కేంద్రంగా గవర్నర్ సమక్షంలో చర్చలు జరిగినా ఒక్క సమస్య పరిష్కరించుకోలేకపోయారు. తర్వాత ఐదేళ్లు అసలు చర్చలే జరగలేదు. పట్టించుకోలేదు. ఇప్పుడు విభజన చట్టానికి పదేళ్లు పూర్తయ్యాయి. ఇప్పుడు ప్రభుత్వాలు మారడంతో విభజన సమస్యలను పరిష్కరించుకోవాలని మరోసారి ప్రయత్నాలు ప్రారంభించాయి.

**షెడ్యూల్ 9 , 10 సంస్థల విభజనపై పీట ముడి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏపీ, తెలంగాణగా విడిపోయి పదేళ్లు దాటిపోయింది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపు పొందింది. ఇప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదు. విభజన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఆస్తుల విభజన, విద్యుత్ బిల్లుల బకాయిలు వంటి అనేక సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. అధికారిక వర్గాల ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య చట్టంలోని షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో జాబితా చేసిన వివిధ సంస్థలు, కార్పొరేషన్ల విభజన, అనేక అంశాలపై ఇంకా ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఇంకా పూర్తి కాలేదు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం 89 ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లు తొమ్మిదో షెడ్యూల్‌లో జాబితా చేశారు. చట్టంలోని 10వ షెడ్యూల్‌లో ఏపీ స్టేట్ కో-ఆపరేటివ్ యూనియన్, ఎన్విరాన్‌మెంట్

6లో

## ఇంకా రాని
# ఏకాభిప్రాయం
### - కేబినెట్ విస్తరణ వాయిదా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణ ఎప్పుడైనా ఉంటుందని అనుకున్నారు. రేవంత్ రెడ్డి గవర్నర్ ను కూడా కలవడంతో రాజ్ భవన్ లో ఏర్పాట్లు జరరగమే తరువాయని ప్రచారం జరిగింది. కానీ ఇప్పుడు మళ్లీ సీన్ మారిపోయింది. ఇప్పుడల్లా మంత్రి వర్గ విస్తరణ లేదని కొత్త మంత్రులెవరూ ప్రమాణం చేయడం లేదని చెబుతున్నారు. దీనికి కారణం హైకమాండ్ నుంచి ఇంకా గ్రీన్ సిగ్నల్ రాకపోవడమే. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు. మంత్రి వర్గ విస్తరణతో పాటు పీసీసీ చీఫ్ ఎంపికపై పార్టీ అగ్రనేతలతో చర్చలు జరిపారు. ప్రస్తుతం పాలనపై దృష్టి పెట్టాలని పూర్తి స్థాయి బడ్జెట్ పై కసరత్తు చేసి హామీల అమలు దిశగా కృషి చేయాలని హైకమాండ్ రేవంత్ కు చెప్పినట్లుగా తెలుస్తోంది. తెలంగాణ కేబినెట్‌లో ప్రస్తుతం ఆరు ఖాళీలు ఉన్నాయి. ఇందులో నాలుగైదు స్థానాలను భర్తీ చేయాలని రేవంత్ అనుకుంటున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలకు ప్రాతినిధ్యం లేదు. ఆయా జిల్లాలతో పాటు తీవ్రంగా ఒత్తిడి తెస్తున్న మరికొంత మంది సీనియర్లకు

6లో

## మణిపూర్‌పై
# రాజకీయాలు ఆపండి
### - కాంగ్రెస్‌కు ప్రధాని నరేంద్ర మోదీ చురకలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చేసిన ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం రాజ్యసభలో మణిపూర్ అంశాన్ని ప్రస్తావించారు. మణిపూర్‌లో పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడానికి

6లో

# కాంగ్రెస్‌లోకి కేకే
### - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఖర్గే



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. రాజ్యసభ సభ్యుడు, తెలంగాణకు చెందిన కీలక నేత కె.కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆయన కాంగ్రెస్ లో జాయిన్ అయ్యారు. ఖర్గే ఆయనకు కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేకే స్వతహాగా కాంగ్రెస్ నేత. ఆయన పలుమార్లు పీసీసీ చీఫ్ గా పని చేశారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ఒక్క సారే గెలిచారు. తర్వాత ఎప్పుడూ ఎన్నికల్లో

6లో

## తెలంగాణలో 213 మంది
# ఖైదీల విడుదల

- విడుదలైన ఖైదీల్లో మూడో వంతు మందికి ఉపాధి అవకాశాలు
- మిగతావారికి కూడా ఉపాధి కల్పించేందుకు ప్రయత్నాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 213 మంది ఖైదీలను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేస్తోంది. కేవలం విడుదల చేయటమే కాదు వాళ్లందరికీ ఉపాధి అవకాశాన్ని కూడా జైళ్ల శాఖ కల్పిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా జాబ్ మేళాను కూడా ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీజీ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ విడుదలవుతున్న ఖైదీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ జైళ్ల శాఖ చరిత్రలో నేడు ఓ మైలు రాయి లాంటిదన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చాక ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అందులో

6లో

# అమరావతిలో జగన్ విధ్వంసం
### - శ్వేతపత్రంలో సంచలన విషయాలు చెప్పిన చంద్రబాబు

- అమరావతి ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే కష్టమంతా వృథా అయిందనే బాధ ఉందన్న ఏపీ సీఎం
- ఇన్వెస్టర్లకు ఆ భూతం, ఆ దుర్మార్గుడు ఇంకా ఉంటాడనే భయం ఉందని వ్యాఖ్య
- ప్రజావేదిక నుంచి విధ్వంసం ప్రారంభించాడని ఆగ్రహం
- 2004లో నేను కంటిన్యూ అయి ఉంటే హైదరాబాద్ వేరే లెవల్లో ఉండేదన్న చంద్రబాబు




**అమరావతి :** రాజధాని అమరావతి పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు శ్వేత పత్రం విడుదల చేశారు. మొన్నటికి మొన్న పోలవరం ప్రాజెక్టు పైన శ్వేత పత్రం విడుదల చేసిన చంద్రబాబు తాజాగా రాజధాని అమరావతి పరిస్థితిని కళ్ళకు కట్టినట్టు వివరించారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం తాను రాజధానిని నిర్మించాలని చూస్తే జగన్ రాజధాని అమరావతిలో విధ్వంసం సృష్టించారని చంద్రబాబు విమర్శించారు.

**ల్యాండ్ పూలింగ్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది**

చేపట్టిన ఏ ప్రాజెక్టు అయినా విన్-విన్ పద్ధతిలోనే ముందుకు సాగామని అమరావతిని కూడా అలాగే ప్రారంభించామన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి భూములు ఇచ్చిన వారు కూడా సంతోషంగా ఉండాలన్నదే తన ఉద్దేశమన్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మించిన సమయంలో అలాగే చేశామని అమరావతిలోనూ అదే విధంగా ల్యాండ్ పూలింగ్ నిర్వహించామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ల్యాండ్ పూలింగ్ అమరావతిదే అన్నారు.

6లో

## హథ్రాస్ ఘటన విచారణకు
# సిట్ నియామకం
### - జ్యుడీషియల్ ఎంక్వైరీకి ఆదేశించిన యోగి సర్కార్



**లక్నో (ప్రశ్న న్యూస్)** హత్రాస్ ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక ప్రకటన చేశారు. విచారణ జరిపేందుకు సిట్‌ని నియమించినట్టు వెల్లడించారు. ఇప్పటికే

6లో

# జగన్ కేసులో ట్విస్ట్
### - రోజువారీ విచారణకు హైకోర్టు ఆదేశం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి భారీ షాక్ తగిలింది. ఆయనపై నమోదైన సీబీఐ, ఈడీ కేసుల విచారణలను రోజువారీగా చెపట్టాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. జగన్‌పై నమోదైన సీబీఐ, ఈడీ కేసులను రోజువారీ విచారణ చేపట్టి తేల్చేసేలా హైదరాబాద్ సీబీఐ కోర్టుకు ఆదేశాలివ్వాలంటూ హరిరామజోగయ్య తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు పిల్ దాఖలు చేశారు సీబీఐ, ఈడీ కేసులు లేని నేతను ఎన్నుకోవాలని ప్రజలు అనుకుంటున్నారని సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసుల్లో నిందితుడైన జగన్ వరుస పిటిషన్లు వేసి విచారణలో జాప్యం చేస్తున్నారన్నారు. ఈ పిటిషన్ ను ఎన్నికలకు ముందే దాఖలు చేశారు. విచారణ జరిపిన హైకోర్టు జగన్ కేసులను రోజువారీ విచారణ చేపట్టాలని ఆదేశించింది.

6లో

# ఎన్నో తట్టుకుని నిలబడ్డాం
### - తాజా ఓటమితో బీఆర్ఎస్ దిష్టి పోయింది



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ కోసం ఉద్యమం సమయంలో ఎన్నో పరిస్థితులను తట్టుకుని నిలబడ్డామని నేటి పరిస్థితులు ఒక లెక్కే కాదని బీఆర్ఎస్ అధినేత నిలబడ్డామని ఇప్పటి పరిస్థితులు ఒక లెక్కే కాదని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. ఎర్రవల్లి ఫాంహౌస్‌లో బుధవారం తనను కలిసేందుకు మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ జిల్లాల నుండి వచ్చిన కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. రెండున్నర దశాబ్దాల బీఆర్ఎస్ ప్రస్థానంలో ప్రతి అడుగులో అద్భుతమైన విజయగాథలే తప్ప అపజయగాథలు లేవన్నారు. తెలంగాణ సాధన కోసం బయలుదేరిన నాటి వ్యతిరేక పరిస్థితులనే తట్టుకుని నిలబడ్డ పార్టీకి ప్రస్తుత పరిస్థితులు ఒక లెక్కే కాదన్నారు. ఎలాంటి ఆటంకాలనైనా

6లో

# సమస్యలు తీరుస్తాను..
## కానీ కాస్త సమయం ఇవ్వండి

- పిఠాపురంలో 3 ఎకరాలు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు వెల్లడి
- కన్నీళ్లు తుడవలేని అధికారం ఎందుకని వ్యాఖ్య
- పిఠాపురం ప్రజల విజ్ఞప్తులను తీసుకోవడానికి ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు వెల్లడి
- అయిదేళ్లలో అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానన్న పవన్ కల్యాణ్

7లో



# మరో 15 నెలల్లో అసలు బీఆర్ఎస్ పార్టీ ఉంటుందా.?

## - బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరటంపై రఘునందన్ రావు స్పందన

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రాజకీయ పరిస్థితులు రోజు రోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి ప్రతిపక్షానికే పరిమితమైన బీఆర్ఎస్ మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కనీసం ఖాతా కూడా తెరవకపోవటంతో గులాబీ నేతలు తమ భవిష్యత్ చూసుకుంటున్నారు. ఈ క్రమంలోఇప్పటికే ఆరుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోగా మరో 10 నుంచి 20 మంది ఎమ్మెల్యేలు జంపింగ్‌కు సిద్ధంగా ఉన్నారంటూ కాంగ్రెస్ నేతలు చెప్తూ వస్తున్నారు. కాగా ఇప్పుడు బీజేపీ నేతలు కూడా ఇదే విషయాన్ని గుర్తుచేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు ఈ నెల చివర్లో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయని ఆలోపే మరో 15 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారే అవకాశం ఉందంటూ బాంగ్ పేల్చారు. మరో 15 నెలల వరకు రాష్ట్రంలో అసలు బీఆర్ఎస్ పార్టీ ఉంటుందా.? అనేది డౌటే అంటూ కీలక కామెంట్లు చేశారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి అడుగులు తడబడుతున్నాయని రఘునందన్ రావు విమర్శించారు. అధికారంలోకి వచ్చి 7 నెలలైనా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కాలేదని కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలోని రైతుల సమస్యలను వెంటనే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. కాగా ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి 5 రోజుల పాటు ఢిల్లీలో పర్యటించిన విషయాన్ని గుర్తు చేసిన రఘునందన్ రావు ఆ సమయం మొత్తం రాజకీయాల గురించే తప్ప.. రాష్ట్ర అభివృద్ధికి కోసం ఒక్క క్షణం కూడా కేటాయించలేదని విమర్శించారు.

ఇదిలా ఉంటే రాష్ట్రంలో ఇప్పటికే ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరుకున్న విషయం తెలిసిందే. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు పార్లమెంట్ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ కండువా కప్పుకోగా ఆ తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సంజయ్, కాలే యాదయ్య వరుసగా హస్తం గూటికి చేరుకుని బీఆర్ఎస్ అధిష్ఠానానికి షాక్ ఇచ్చారు. కాగా మరో 10 మంది ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు సిద్ధంగా ఉన్నారంటూ ఈమేరకు చర్చలు కూడా జరిగాయంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.



# వాళ్లే లక్ష్యంగా 'ఆపరేషన్ ముస్కాన్-10'

- ఆపరేషన్ ముస్కాన్-10 ప్రారంభించిన రాచకొండ పోలీసులు
- జులై 1 నుంచి జులై 31 వరకు సాగనున్న ఆపరేషన్ ముస్కాన్
- ప్రత్యేక బృందాలతో పాటు ఈసారి దర్పన్ టెక్నాలజీ వినియోగం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సంతోషంగా చదువుకుంటూ ఆటపాటలతో సాగాల్సిన చిన్నారుల బాల్యాన్ని చిదిమేస్తున్న బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి పిలుపునిచ్చారు. నేరేడ్ మెట్‌లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్ పదో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తప్పిపోయిన పిల్లలను గుర్తించడంతో పాటు భిక్షాటన, బాలకార్మికులు, మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరీ మొదలైన వాటిలో చిక్కుకున్న చిన్నారులను రక్షించే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-10 పనితీరుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో బాలకార్మిక వ్యవస్థ ఒక వ్యాధిలాగా మారిందని, అది ఎంతో మంది అమాయక పిల్లల బాల్యాన్ని నాశనం చేస్తోందని పేర్కొన్నారు. ప్రధానంగా తల్లిదండ్రుల పేదరికం వల్ల పిల్లలు వెట్టిచాకిరీ కోరల్లో చిక్కుకుని తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా, తమ పిల్లలను మాత్రం వెట్టిచాకిరీ కూపంలోకి నెట్టకూడదని, పిల్లల చదువు కోసం ప్రభుత్వం ఉచితంగా ఎన్నో కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెట్టి చాకిరీ నిర్మూలనలో ప్రజా భాగస్వామ్యం ఉండాలని, ప్రజలు కూడా దాన్ని తమ నైతిక బాధ్యతగా భావించాలని తరుణ్ జోషి పిలుపునిచ్చారు. రాచకొండ పరిధిలో మానవ అక్రమ రవాణా, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని సీపీ పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణా మీద ఉక్కు పాదం మోపుతున్నామని, ప్రత్యేక బృందాల ద్వారా ఎంతో మందిని రక్షించామని, కేసులు నమోదు చేశామని తెలిపారు. "ఆపరేషన్ ముస్కాన్-10" ద్వారా నిరాశ్రయులైన పిల్లలతో పాటు భిక్షాటనలో చిక్కుకున్న పిల్లలు, బాలకార్మికులను రక్షించి.. పునరావాసం కల్పించడమే లక్ష్యంగా 1 జూలై 2024 నుంచి 31 జూలై 2024 వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్టు తెలిపారు. ఇందుకోసం ఒక ఎస్ఐ, నలుగురు పోలీసు కానిస్టేబుల్‌లు ఉండేలా (ఒక మహిళా పోలీసు కానిస్టేబుల్‌తో సహా) ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందాలు అక్రమ రవాణాలో చిక్కుకున్న పిల్లలను రక్షించి పునరావాసం కల్పిస్తాయి. వివిధ కారణాల వల్ల వారి కుటుంబాల నుండి విడిపోయిన లేదా తప్పిపోయిన పిల్లలను గుర్తించడానికి "దర్పన్" అనే ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఒడిషా, బీహార్ వంటి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఇటుక బట్టీ కార్మికుల పిల్లలు విద్యకు దూరం కాకూడదు అని వారి నివాస ప్రాంతంలోనే వర్క్ సైట్ పాఠశాలలను నడుపుతున్న విషయం గుర్తుచేశారు.



ఈ కార్యక్రమంలో డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, ఏసీపీ వెంకటేశం, రంగారెడ్డి జిల్లా సంక్షేమ అధికారిణి పద్మజా రమణి, మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారి కృష్ణా రెడ్డి, రంగారెడ్డి జిల్లా సీడబ్ల్యూసీ ఛైర్ పర్సన్ నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా సీడబ్ల్యూసీ ఛైర్ పర్సన్ రాజా రెడ్డి, యాదాద్రి సీడబ్ల్యూసీ ఛైర్ పర్సన్ జయశ్రీ, మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి, మేడ్చల్, యాదాద్రి జిల్లాల డీసీపీఓలు పాల్గొన్నారు.

# కోర్టు స్టే పేరుతో అక్రమ నిర్మాణాలు

- అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో చైన్ మెన్లదే అవినీతి రాజ్యం
- ఉప్పల్ ఎమ్మెల్యేను చూసైనా ఇక్కడ పరిస్థితి మారేనా.?
- ఎమ్మెల్యే పేరు చెప్పుకొని రాజకీయ నాయకుల వసూల్ దందా
- కార్పొరేటర్ల కనుసైగల్లో అక్రమ నిర్మాణాల జోరు

సీతాఫలమండి (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ నియోజకవర్గ అక్రమ నిర్మాణాలకు కేంద్ర బిందువుగా మారుతుంది. అవినీతి అక్రమాలపై ఒకపక్క స్థానికులు ఫిర్యాదు చేస్తుంటే స్పందించవలసిన అధికారులు చోద్యం చూడడం నోటీసులు జారీ చేయడం తో చేతులు దులుపుకుంటున్నారు. ఇంకాస్త ముందుకెళ్లి కోర్టు స్టే ఉందంటూ కాలక్షేపం చేస్తున్నారు తప్ప చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. సీతాఫలమండి రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా నాలుగు అంతస్తుల అక్రమ నిర్మాణం చేయడంతో పాటు స్టిల్ట్ లో నిర్మాణాలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం అంతా టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్తే కోర్టు స్టే ఉన్నట్టు చెప్పడం తప్ప దానిపైన స్టే తొలగించడానికి ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని కోర్టు స్టే కాల పరిమితి ఎంత.? ఎన్ని నెలల వరకు ఉంటుంది. అక్రమ నిర్మాణాలపై కోర్టు స్టేలు ఉంటే మీడియా దృష్టికి ఎందుకు తీసుకురావడం లేదు టౌన్ ప్లానింగ్ ఏసీపీ తెలపాలి. కానీ దాని వెనుక ఆర్థిక లావాదేవీలే కారణం అన్న ఆరోపణలు ఉన్నాయి. స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు అక్రమ నిర్మాణదారులకు చేతులు కలిపి వారి జూనియర్లతో కోర్టు స్టేలు జారీ చేయిస్తున్నారని అందుకోసమే వాటిని వెకెట్ చేయించకుండా కావాలని కాలక్షేపం చేస్తున్నారు. ఏ కోర్టు అక్రమ నిర్మాణం చేసుకోమని చెప్పదని తప్పుడు సమాచారం ఇచ్చి కోర్టు స్టేలు తీసుకురావడం సర్వసాధారణంగా మారింది. అయిన టౌన్ ప్లానింగ్ అధికారులు కోర్టు స్టే పేరు చెప్పి కాలక్షేపం చేయడం విడ్డూరంగా ఉంది. సీతాఫలమండి రహదారిపై పక్కింటి నెంబర్ 11-1-721/1 రోడ్డు విస్తరణ ఉండగా నిర్మాణం చేయడం అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేసి జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి కొట్టడం వెనక టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారులు ఉన్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇదే కాకుండా రెసిడెన్షియల్ నిర్మాణం తీసుకొని కమర్షియల్ నిర్మాణం చేశారని ఈ అక్రమ నిర్మాణమును వెంటనే సీజ్ చేయాలని దీని వెనుక స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

కానీ టౌన్ ప్లానింగ్ అధికారులు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులకు సరైన సూచనలు సలహాలు ఇవ్వకపోవడం వల్లనే స్టే వెకెట్ చేయించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఏది ఏమైనా సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు లంచాల వ్యామోహం తగ్గడం లేదు.

### ఉప్పల్ ఎమ్మెల్యే ని చూసైనా సికింద్రాబాద్ నియోజకవర్గ నాయకులు మారేనా.?

ఉప్పల్ నియోజకవర్గం లో అవినీతి అక్రమాలను ప్రోత్సహిస్తున్న అధికారులను ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉక్కుపాదం మోపుతున్నారు. బహిరంగంగ సమావేశం ఏర్పాటు చేసి అధికారులను నిలదీయడం చూస్తుంటే ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలా ఇతర నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు పనిచేస్తే ఎంత బాగుంటుందో అంటూ లోలోన మదన పడుతున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో అక్రమ నిర్మాణాలకు కొదవలేదు ఇక సీతాఫలమండి, బౌద్ధ నగర్ డివిజన్లలో కాసుల వర్షం కురుస్తూనే ఉంది. వాస్తవానికి సికింద్రాబాద్ నియోజకవర్గ అక్రమ నిర్మాణాలపై స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఏ రోజు వాటిని పట్టించుకున్న దాఖలాలు లేవు.

ప్రోత్సహించిన దాఖలాలు లేవు. కానీ స్థానిక కార్పొరేటర్లు, వాళ్ల షాడోలు ఆయన పేరు చెప్పుకొని భారీగా అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించడం బహిర్గత రహస్యమే. అయితే ఎమ్మెల్యే పేరుని వాడుకొని అక్రమ నిర్మాణాలు చేస్తున్న అధికారులపై నాయకులపై ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేయకపోవడం వారిని మందలించకపోవడంతో ఇక వారి అవినీతికి అంతం లేకుండా పోయింది.

ఇదే అదనుగా సికింద్రాబాద్ సర్కిల్ చైన్ మెన్ లు అక్రమ నిర్మాణాలను భారీగా ప్రోత్సహిస్తున్నారు. ఇప్పటికైన జిహెచ్ఎంసి ఉన్నత అధికారులలో మార్పు వచ్చి ఉప్పల్ ఎమ్మెల్యేను ఆదర్శంగా తీసుకోవాలని కోరుకుందాం.



# టీపీసీసీ చీఫ్ ఎంపిక తాత్కాలికంగా వాయిదా



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి ఎన్నిక గురించి గత కొన్ని రోజులుగా కసరత్తు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ పదవికి బీసీ నేతను ఎంపిక చేయబోతున్నారని అందులో భాగంగానే మహేశ్ కుమార్ గౌడ్ పేరు దాదాపు ఫైనల్ అయిందని కూడా ఈ మధ్య వార్తలు వచ్చాయి. కానీ, పీసీసీ చీఫ్ ఎంపిక విషయంలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ ప్రక్రియను కొద్ది రోజుల పాటు తాత్కాలికంగా వాయిదా వేయనున్నట్లుగా ప్రకటించింది. తెలంగాణ కొత్త పీసీసీ అధ్యక్షుడి నియామకం కోసం వివిధ నేతల పేర్లను పరిగణనలోకి తీసుకోగా.. రాష్ట్ర కాంగ్రెస్ నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని తెలుస్తోంది. అందుకే ఆ ఎంపిక ప్రక్రియను ఏఐసీసీ వాయిదా వేసినట్టు సమాచారం. ఈ విషయంలో వారం రోజుల తర్వాత మరోసారి కదలిక వస్తుందని భావిస్తున్నారు. అప్పుడు మరోసారి టీపీసీసీ చీఫ్ ఎంపిక గురించి చర్చించాలని ఏఐసీసీ పెద్దలు నిర్ణయించారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతల పరస్పర అంగీకారం తర్వాతే టీపీసీసీ చీఫ్ పేరును ప్రకటించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. తెలంగాణ పీసీసీ పదవి కోసం రేసులో ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, నిజామాబాద్ మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, ఎంపీలు బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ పేర్లు వినిపిస్తున్నాయి. మరోవైపు, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పదవుల్లో ఉన్నటువంటి డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క కూడా టీపీసీసీ చీఫ్ పదవిని అడుగుతున్నట్లు చెబుతున్నారు. మొత్తానికి నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో అధ్యక్ష పదవి ఎంపిక ప్రక్రియను వాయిదా వేసినట్లు చెబుతున్నారు.

# చిటికెనకు చేనేత సంఘ సన్మానం

- చేనేత వస్త్ర వ్యాపార సంఘ ఘన సన్మానాన్ని అందుకున్న డా.చిటికెన కిరణ్ కుమార్



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) వస్త్రోత్పత్తి నందు రాష్ట్రంలోనే దశాబ్దాల చరిత్ర కలిగిన సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘం బుధవారం రోజున నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పలు జాతీయ అంతర్జాతీయ అవార్డుల గ్రహీత, ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్ ను వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షులు తాటిపాముల దామోదర్ శాలువా, జ్ఞాపిక తో ఘనంగా సన్మానించారు. సంఘ బాధ్యులు మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయంగా రచనల ద్వారా సిరిసిల్ల పేరు ప్రఖ్యాతులను, కీర్తి ప్రతిష్టలను చిటికెన కిరణ్ కుమార్ ఉన్నత స్థానంలో నిలుపుతున్నాడని అందరూ గర్వించదగ్గ విషయం అని శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గౌడ రాజు, ఉపాధ్యక్షులు ఏనుగుల ఎల్లయ్య, శ్రీగాద విష్ణు, సాప భగవాన్ మరియు పారిశ్రామికవేత్తలు చిలుక సత్యం , చిటికెన వెంకటేశం, ఏనుగుల లక్ష్మణ్, గౌడ కిరణ్, ఎల్దండి శ్రీనివాస్ పురప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలి

- ఉపసర్పంచ్ ,తేదేపా నాయకులు వినోద్ నాయుడు
- విద్యార్థులకు పుస్తకాలు నోట్బుక్ అందజేత



నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలనిసమాజంలో విద్య ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనిచదువుతోనే మంచి భవిష్యత్తు సాధ్యమని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధన దిశగా ముందుకు వెళితే అనుకున్నది సాధించ వచ్చు నన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టు కుని తమ పిల్లలు బాగా చద వాలని పాఠశాలలకు పంపు తుంటారని విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి మంచి మార్కులు సాధించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఉపసర్పంచ్ వినోద్ కుమార్ .నాయుడుఅన్నారు. బుధవారం ఓజిలి మండలం లోని కార్జి మేడు పాఠశాలలో తెలుగుదేశంపార్టీ నాయకులు ఉపసర్పంచ్ వినోద్ కుమార్ నాయుడుమాజీ , మాజీ సర్పంచ్, పరంధామరాజు, ప్రధానోపాధ్యాయులు కె సురేంద్ర, చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్, బుక్స్అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వంలో చదువుకు పెద్ద పీట వేస్తారని రాష్ట్రాన్ని విద్యా రంగంలో నెంబర్ వన్ గా నిలబెడతారని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నారని చెప్పారు. నేటి సమాజంలో అన్ని రంగాల్లో ఉన్నత స్థానాల్లో నిలిచిన ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించిన వారేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగా పురోభివృద్ధికి పెద్దపేట వేస్తున్నదని ఆయన తెలిపారు. పేద విద్యార్థులకు మెరుగైన వసతులతో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తున్నదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు,సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సారధ్యంలో వసతులు, సదుపాయాలతో పాటు బోధనలో విప్లవాత్మక మార్పులకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎందరో ఉన్నత శిఖరాలు సాధించారన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# కొత్త చిక్కుల్లో కొత్తపల్లి భవిష్యవాణి యంత్రం చోరీ






కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) దేశంలో యువత మత్తుకు చిత్తువుతుందని, చెడు వ్యసనాలకు బానిసై పసి ప్రాయంలోనే నూరేళ్ళ నిండుతుంటే,మరి కొందరికి మాత్రం కుటుంబ పెద్దలకు శ్రేయోభిలాషులకు గుదిబండగా మారుతున్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా మరకద్రావ్యలు,గంజాయి,కోకెన్,స్ట్రెయిన్, వైట్ నర్, మద్యం తదితర చెడు వ్యసనాలకు అలవాటు పదుతున్నారు. ముఖ్యంగా విద్యార్థి దశలో ఈ వ్యసనాలకు దగ్గరై, ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.దేశంలో ఉన్న మెట్రోపాలిటన్ సిటీల్లో యువత కొత్త కొత్త సాంప్రదాయాలకు తెరలేపింది.ఆరు నెలల క్రితం బాధ్యతలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రభుత్వం.రెండు తెలుగు రాష్ట్రాల్లో యువతను చిత్తు చేసే మారకద్రావ్యలు మచ్చుకైనా కానీ రావద్దని పోలీసులకు ఆదేశాలు జారీ చేసినా పాలకులు.ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంతీసుకున్న నిర్ణయానికి పోలీస్ బాసులు చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తు తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఇక మందుబాబుల గురించి చెప్పనక్కర్లేదుహైదరాబాద్ నగర కొత్వాల్ ఆదేశాల మేరకు నగరంలో ఉన్న ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏదో ఒక మూల డ్రంక్అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు.హైదరాబాద్ పరిధిలో డ్రింక్ అండ్ డ్రైవ్ లో ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి.జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలిం నగర్,మాదాపూర్ కొండాపూర్ హైటెక్ సిటీ తదితర ప్రాంతాల్లో మందుబాబులు తాగిన మైకంలో ఇష్టానుసారంగా ప్రవర్తిస్తుంటారు.అదిగాక సంపన్న వర్గాల కుటుంబాలకు చెందిన వారి మంటూ విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ అధికారులతో విచక్షణారహితంగా వ్యవహరించడమేకాకుండా డ్యూటీ లో ఉన్న సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషిస్తారు, ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నవి కొక్కోలలు.ఇలా చెప్పుకుంటూ పోతే జంట నగరాల్లో అడ్డంగా దొరికిపోయిన తాగుబోతులసంఖ్య సగటున ప్రతి రోజూ వెయ్యిలల్లో ఉంటుందంటే అతిశయోక్తి లేదు.అడ్డంగా దొరికాను,అందుకే చోరీ చేశాను: బోయిన్ పల్లి ట్రాఫిక్ పోలీసులు గత నెల 27/6/24న పుల్లారెడ్డి భవనంవద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంలో సుమారు అర్ధరాత్రి 12:50 నిమిషాలకుకొత్త పల్లి శ్రావణ్ కుమార్ వృత్తి :కారు డ్రైవర్, వయస్సు :27.టాటా జెస్ట్ కారులో పుల్లారెడ్డి నివాసం మలుపు తిరుగుతున్న సమయంలో ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు చేస్తున్నప్పుడు బ్రీతింగ్ ఎనైలేజర్ తో పరీక్షిస్తున్న సమయంలో విధి నిర్వహణలో ఉన్న పోలీస్ ఆఫీసర్ ని తొసెసి బ్రితింగ్ ఎనైలేజర్ తో పాటు పారిపోయిన కొత్తపల్లి శ్రావణ్ కుమార్.మందుబాబుల భవిష్యవాణి చెప్పే యంత్రాన్నితస్కరించిన వ్యక్తి కోసం గాలింపు మొదలుపెట్టారు బోయిన్ పల్లి పోలీసులు.కొత్తపల్లి కారు సీసీ కెమెరాల్లో రికార్డ్ అయిన కారు నెంబర్ ఆధారంగా దర్యాప్తు చేయగా చిరునామా లభ్యమైంది.కొత్తపల్లిని అదుపులోకి తీసుకొవడమే కాకుండా పోయినా బ్రీతింగ్ఎనైలేజర్ తో పాటు టిజె:22బిటి-0365 కారునిస్వాధీనం చేసుకున్నారు.అలాగే ఐపిసి:353,356,379సెక్షన్ ల కింద కేసు నమోదు చేశారు.సెక్షన్ 353 విధి నిర్వహణలో ఉన్న అధికారి పైదురుసుగా ప్రవర్తించడం, ప్రభుత్వ ఆస్తిని (వస్తువుని) చోరీ చేయడం.

ఎదుటి వారి చేతిలో నుంచి వస్తువును ఎత్తుకు పోవడం(స్నాచింగ్) ఐపిసి సెక్షన్ 379 కింద కేసు నమోదు చేసిన బోయిన్ పల్లి పోలీసులు.బోయిన్ పల్లి పోలీసులు వివరణ: బేగంపేట డివిజన్ పరిధిలోనే కాకుండా మరె ఇతర ప్రాంతాల్లో కూడా ట్రాఫిక్,లాండ్ అండ్ ఆర్డర్ పోలీసులు రేయి పగలు ప్రజల కోసం విధి నిర్వహణలో డ్యూటీ చేస్తారు.ఉన్నత అధికారులు ఆదేశాలు మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామే కానీప్రజలను ఇబ్బందులు గురి చేసే ఆలోచన పోలీసులకు ఉండదని నగర వాహనదారులు అర్థం చేసుకోవాలని పోలీసులు కోరారు.మద్యం సేవించి వాహనాలు నడపడం నేరం.అదిగాక మద్యం మత్తులో అతివేగంగా డ్రైవింగ్ చేస్తూ ఇతరులకు ఇబ్బందులు సృష్టించడం చట్టరీత్యా నేరంఅంటున్నారు బోయిన్ పల్లి పోలీసులు.అతివేగంతో పాటుఅమాయల జీవితాలకు ముగింపు పలుకుతూ,వారి కుటుంబాల్లో చీకటిని మిగులుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్న బోయిన్ పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగయ్య, లాండ్ అండ్ ఆర్డర్ ఎల్.లక్షినారాయణ రెడ్డి.

# అనాధాశ్రమంలో ఘనంగా జాఫర్ పుట్టినరోజు వేడుకలు

**- పలువురికి అన్నదానం**

**- భారీ కేకు బాణా సంచాలతో శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు, అభిమానులు**






ఓజిలి (ప్రశ్న న్యూస్ ) చికెన్ వ్యాపారస్తుడు, తెలుగుదేశం పార్టీ వీరాభిమాని షేక్ జాఫర్ నాయుడుపేట పట్టణంలోని చేయూత చిన్నపిల్లల అనాధాశ్రమంలో బుధవారం తన పుట్టినరోజు ను జరుపుకున్నారు. ఈ సందర్భంగా అనాధాశ్రమంలోని ప్రతి ఒక్కరికి చికెన్ బిర్యానీ, కేకు, స్వీట్లు పంచిపెట్టి వారితో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా అందర్వాహకులు కృష్ణయ్య మాట్లాడుతూ జాఫర్ తన పుట్టినరోజు సందర్భంగా మా చేయూత చిన్నపిల్లల అనాధాశ్రమంలోని అందరికీ అన్నదానం చేసి తన పుట్టినరోజును జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తల్లిదండ్రులను కోల్పోయి తమ ఆశ్రమంలో తమ ఆశ్రమంలో జీవనం సాగిస్తున్న చిన్నపిల్లలకు చికెన్ బిర్యానీ పెట్టడంతో వారు చాలా సంతోషంగా భుజించారన్నారు.ఇలాగే దాతలు తమ ఆశ్రమం కు సహకరించాలన్నారు. అనంతరం జాఫర్ మాట్లాడుతూ తన పుట్టినరోజును అనాధాశ్రమం లోని చిన్న పిల్లల మధ్యలో జరుపుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు . అదేవిధంగా ఓజిలిలో జాఫర్ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ ఏర్పాటు చేసి బాణాసంచా కాల్చి ఆయన స్నేహితులు అభిమానులు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు పండు కిరణ్ రమేష్, శరవన్ , వెంకి, చరణ్, స్నేహితులు అభిమానులు ఉన్నారు.

# 213 మంది జీవిత ఖైదీలకు క్షమాభిక్ష

# ఖైదీలకు ఉపాధి కల్పన పై అవగాహన సదస్సు...

## రాష్ట్ర హోం శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు..

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జీవిత ఖైదు అనుభవిస్తున్న అర్హులైన 213 మంది జీవిత ఖైదీలకు క్షమాభిక్ష, హైదరాబాద్ చర్లపల్లి కేంద్ర కారాగారంలో 213 మంది ఖైదీలను విడుదల చేసి వారికి మార్గదర్శకం, ఉపాధి కల్పనపై అవగాహన కల్పించి ఉద్యోగ మేళా కార్యక్రమం ఏర్పాటు చేసిన జైళ్లశాఖ, ముఖ్య అతిథిగా హాజరై ఖైదీలకు సత్ప్రవర్తనతో మెలగాలని హితబోధ చేసిన జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా. చర్లపల్లి జైలు నుండి 61, ఓపెన్ ఎయిర్ జైలు నుండి 31 మంది ఖైదీలు విడుదల కానున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐజీ వై.రాజేష్, డీఐజీలు మురళీ బాబు, శ్రీనివాసరావు, చర్లపల్లి జైలు సూపరిండెంట్ సంతోష్ రాయ్, ఓపెన్ జైలు సూపరిండెంట్ సమ్మయ్య, చంచల్ గూడ సూపరిండెంట్ శివకుమార్ గౌడ్, చర్లపల్లి జైలు అధికారులు, ఖైదీలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈరోజు, 03.07.2024, (213) తెలంగాణా వ్యాప్తంగా ఉన్న జైళ్లలో ఖైదీలుగా ఉన్న ఖైదీలు, దీర్ఘకాలంగా జైలులో మగ్గుతున్నారు, వారికి తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగా విడుదల చేసింది. నిన్న విడుదలైన ఖైదీలకు తెలంగాణ జైళ్లలో కౌన్సెలింగ్ కార్యక్రమం, జాబ్ మేళా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా, ఐపిఎస్ పాల్గొన్నారు. తెలంగాణ, హైదరాబాద్: శ్రీ. వై. రాజేష్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ (అడ్మిన్), తెలంగాణ, హైదరాబాద్, శ్రీ. ఎన్. మురళీ బాబు, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ (వెల్ఫేర్), తెలంగాణ, హైదరాబాద్: డాక్టర్ డి. శ్రీనివాస్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, హైదరాబాద్ రేంజ్, హైదరాబాద్: శ్రీ. ఎం. సంపత్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, వరంగల్ రేంజ్, హైదరాబాద్: శ్రీ. సంతోష్ కుమార్ రాయ్, జైళ్ల సూపరింటెండెంట్, సెంట్రల్ జైలు, చర్లపల్లి:







శ్రీ. ఎన్. శివ కుమార్ గౌడ్, జైళ్ల సూపరింటెండెంట్, సెంట్రల్ జైలు. హైదరాబాద్: శ్రీ. టి.కళాసాగర్, జైళ్ల సూపరింటెండెంట్, ఖైదీల వ్యవసాయ కాలనీ, వరంగల్: ఇతర జైలు సిబ్బంది, విడుదలైన ఖైదీల కుటుంబ సభ్యులు. ఖైదీలకు శ్రీను కౌన్సెలింగ్ చేశారు.ఆకెళ్ల రాఘవేంద్ర, మోటివేషనల్ స్పీకర్, %ఢ% శ్రీమతి. జాస్తి రాజేశ్వరి, ఫ్యామిలీ కౌన్సెలర్ %ఢ% సైకాలజిస్ట్, విడుదల తర్వాత ఫలవంతమైన అండ్ ఉత్పాదక జీవితాన్ని గడపడానికి సంబంధించి.

ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.డాక్టర్ సౌమ్య మిశ్రా, ఐపిఎస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ %ఢ% కరెక్షనల్ సర్వీసెస్, తెలంగాణ, హైదరాబాద్, ఈ సమావేశంలో తెలంగాణ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ (అడ్మిన్), హైదరాబాద్ శ్రీ వై. రాజేష్ కూడా ప్రసంగించారు. శ్రీ. ఎన్. మురళీ బాబు, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ (వెల్ఫేర్), తెలంగాణ, హైదరాబాద్, (178) పురుషులు %ఢ% (35) మహిళా ఖైదీలతో కూడిన మొత్తం (213) ఖైదీలకు ముందస్తు విడుదల మంజూరు చేయబడింది.తెలంగాణ జైళ్ల శాఖ నా దేశం ఫిల్లింగ్ స్టేషన్లలో (67) విడుదలైన పురుష ఖైదీలకు అండ్ (03) స్త్రీలు విడుదలైన మహిళా ఖైదీలకు ఉద్యోగాలను అందించింది మరియు (08) విడుదలైన మహిళా ఖైదీలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. వారి సంస్కరణలో భాగంగా, దోషి ఖైదీలకు డా. బరోయూ స్టడీ సెంటర్ ద్వారా ఉన్నత విద్య సౌకర్యం ఉంటుందన్నారు.

**రాష్ట్రంలో జైళ్ల వివరాలు:**

క్ర.సం. నం. (1):జైలు పేరు సెంట్రల్ జైలు, చర్లపల్లి 61
(2) సెంట్రల్ జైలు, హైదరాబాద్ 27.(3 )సెంట్రల్ జైలు, వరంగల్ 20.(4)ఖైదీల వ్యవసాయ కాలనీ, చెర్లపల్లి 31.(5) మహిళల కోసం ప్రత్యేక జైలు, హైదరాబాద్ 35.(6)7 సెంట్రల్ జైలు, సంగారెడ్డి 1
సెంట్రల్ జైలు, నిజామాబాద్ 15 (8)(9) జిల్లా జైలు, మహబూబ్ నగర్ జిల్లా జైలు, నల్గొండ 02 (10) జిల్లా జైలు, ఆదిలాబాద్ 04
(11 )జిల్లా జైలు, కరీంనగర్ 03
(12) జిల్లా జైలు, ఖమ్మం 07
(13) స్పెషల్. సబ్ జైలు, ఆసిఫాబాద్ మొత్తం 04 మొత్తం:213

# ఒగ్గు బాలకృష్ణను సన్మానించిన ఎమ్మెల్యే హరీష్ రావు

**మాజీ మంత్రి హరీష్ రావుకు జీవిత కాలం రుణపడి ఉంటా**



సిద్దిపేట (ప్రశ్న న్యూస్) నారాయణరావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడి ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి తీసుకుంటున్న సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు ఒగ్గు బాలకృష్ణ ను మరియు ఎంపీటీసీల ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా



బాలకృష్ణ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా బాధ్యత అప్పగించి, నాకు సహకరించిన మాజీ మంత్రి హరీష్ రావుకు రుణపడి ఉంటానని, సర్పంచులకు, ఎంపీటీసీలకు ఉపసర్పంచ్ లకు, మండల ప్రజలకు సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని ప్రజా సమస్యలు తీర్చడంలో ఎప్పుడూ ముందుంటానని నాకు ఈ అవకాశాన్ని కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోనేయ గారి సంతోష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభాల ఎల్లారెడ్డి, మట్టే బాల్ రెడ్డి, శాంత రాజు పల్లి ఆంజనేయులు, కోనయ్య, ఎల్లయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చెరువులు కబ్జాకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి

**-వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి**

**-నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలి**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) రహదారులని శుభ్రం చేయడం ద్వారా పోగయ్యే చెత్తతోపాటు కాలనీలలో పేరుకుపోయే నిర్మాణ వ్యర్థాలను గుత్తేదారు ఎప్పటికప్పుడు తొలగించాలని శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం వెస్ట్ జోన్ పరిధిలోని పటాన్చెరువు, ఆర్సిపురం, సర్కిల్లో జెడ్ సి బుధవారం పర్యటించి సంబంధిత అధికారులును వీటిపై పకడ్బందీ పర్యవేక్షణ చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా పలు ప్రాంతాలలో రహదారులు డ్రైనేజ్ మార్కెట్ డ్రైన్లు స్మశాన వాటిక రైతుబజార్ మ్యాక్స్ సొసైటి ఇతర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్ సి మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో మరింత పర్యవేక్షణతో పనిచేసే రహదారులను శుభ్రం చేసెలా పరిశుభ్రత నెలకొనేలా చూడాలని సూచించారు.వర్షాకాలం నేపథ్యంలో ముంపు సమస్యలు లేకుండా నాళాలు డ్రయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. చెరువులు కబ్జాకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.బాక్స్ డ్రైన్ నాలాల నిర్మాణాలను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జెడ్సి వెంట డిసి సురేష్, ఇతర విభాగం అధికారులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన రూ.2500 హామీలను అమలు చేయాలి

**-దిల్ ఖుష్ నగర్ ఐద్వా మహిళా సంఘం**

**సభ్యత్వ కార్యక్రమంలో డిమాండ్**



కూకట్ పల్లి ( ప్రశ్న న్యూస్): కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని బాలానగర్ మండల పరిధిలోని దిల్ కుష్ నగర్ లో డివిజన్ లో స్థానికంగా పలు అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. ముఖ్యంగా బస్తీలో నెలకొన్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని బోరు మరమ్మతులు చేయాలని, అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ నిర్మాణ పనులను పూర్తి చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని కోరారు. అంతేకాకుండా ఆరు గ్యారెంటీలు, కొత్తవారికి రూ. 4వేలు వెంటనే ఇవ్వాలన్నారు. కొత్త రేషన్ కార్డులు, డబల్ బెడ్ రూమ్ ఇల్లులు అర్హులైన వారందరికీ ఇవ్వాలని, అదేవిధంగా మహిళలకు రూ.2500లు వెంటనే బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈ మేరకు దిల్ కుష్ నగర్ లో జరిగిన సభ్యత్వ కార్యక్రమంలో వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం. వినోద, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.విజయ, నాయకురాళ్ళ లక్ష్మీ రాణి, అమీనా, ఆజీమ బేగం, గౌస్య సిరాజ్, పర్వీన్ రెహానా, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# సంత అభివృద్ధి పనులకు 52 లక్షల మంజూరు

**ఎమ్మెల్యే, చైర్ పర్సన్ లకు ధన్యవాదాలు**

**తెలిపిన కౌన్సిలర్ వనచర్ల విమల**



కొత్తగూడెం జులై 3 (ప్రశ్న న్యూస్) జూన్ నెల 29న జరిగిన కౌన్సిల్ మీటింగ్ లో 13 వార్డులోని సంత ప్రహరీ గోడ, చిరు వ్యాపారుల కోసం షెడ్ ల నిర్మాణం కోసం అడిగిన నేపథ్యంలో వాటి కోసం 42 లక్షలు మంజూరు చేసినందుకు గాను స్థానిక కౌన్సిలర్ వనచర్ల విమల ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కమిషనర్, డీఈ లకు వార్డు ప్రజలు, సంత వ్యాపారుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

# విద్యాతోనే ఉన్నత భవిష్యత్తు

- తెదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు
- తెదేపా సీనియర్ నాయకులువల్లూరురమేష్
- తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులుపాడి వెంకటసుబ్బయ్య యాదవ్
- వల్లూరు మురళీధర్ రావు
- మైలం జయ చంద్ర రెడ్డి
- నవ్యాంధ్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం
- ఓజిలి టీడీపీ నేతలు
- విద్యార్థులకు పార్య పుస్తకాలు, బ్యాగులు పంపిణీ

ఓజిలి ( ప్రశ్న న్యూస్) విద్యతోనే ఉన్నత భవిష్యత్తు ఉంటుందని విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి గొప్ప స్థానంలో నిలవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లూరు మురళీధర్ రావు,మైలం జయ చంద్ర రెడ్డి అన్నారు.నవ్యాంధ్ర ప్రదేశ్ అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ఓజిలి టీడీపీ సీనియర్ నాయకులు కంకణాల ప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంటు బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య, వల్లూరు రమేష్,ఓజిలి సీనియర్ నాయకులు వల్లూరు మురళీధర్ ,మైలం జయ జయ చంద్ర రెడ్డి, ఓజిలి వెంకటయ్య,పేర్కొన్నారు. బుధవారం ఓజిలిలోని ఎన్ఎస్ఆర్ కాలనీలోని ప్రాధమిక పాఠశాల, అరుంధతీయ వాడలోని ప్రాధమిక పాఠశాల నందు విద్యార్థులకు ప్రభుత్వ బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యార్థులకు బ్యాగులు, బుక్స్ ఇవ్వడంతోనే చంద్రబాబు నాయుడుకు ప్రభుత్వం విద్య వ్యవస్థపై ఎంత చిత్తశుద్ధి అనేది అర్థమవుతుందని అన్నారు. అదేవిధంగానే చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం తొలి సంతకం మెగా డీఎస్సీపై చేసి విద్య వ్యవస్థలో తిను





మార్పులకు శ్రీకారం చుట్టారని అదే గత వైసీపీ ప్రభుత్వం విద్యార్థులకు నెల గడిచిన పుస్తకాలు, బ్యాగులు అందేవి కావని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పాలనలో ఒక డీఎస్సీ పోస్టు భర్తీ చేసి పాపను పోలేదన్నారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఇంకా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట రద్దు, పెన్షన్ పెంపు ఇలా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబు పాలనతోనే సాధ్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి (2)చంద్రశేఖర్ , ప్రధానోపాధ్యాయులు తోళ్ళ.నారాయణ,తేదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, వల్లూరు రమేష్ ,మైలం జయ చంద్ర రెడ్డి, వల్లూరు మురళీధర్ రావు,టీడీపీ నాయకులు మైలం జయచంద్రా రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలి

- ఎమ్మెల్యేను కోరిన బిజెపి నాయుకులు



నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా గూడూరు అసెంబ్లీనియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిపి ప్రజల ఇబ్బందులను తొలగించాలని గూడూరు నియోజక వర్గ ఎమ్మెల్యేను బీజేపీ నాయకులు కోరారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యేకు పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో 13 జిల్లాలుగా ఉన్న రాష్ట్రాన్ని26 జిల్లాలుగా ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు గురిచేశారన్నారు. గతంలో నెల్లూరు జిల్లాలో ఉన్న గూడూరు నియోజక వర్గాన్ని తిరుపతి జిల్లాలోకి మార్చడంతో ప్రజలు అనేక అసౌకర్యాలకుగురవుతున్నరన్నారు. గూడూరు నుండి నెల్లూరుకి 30 నిమిషాలలో ప్రయాణం గూడూరు నుంచి తిరుపతికి వెళ్లి రావాలంటే ఒకరోజు వృధా అవుతుందన్నారు. తీరప్రాంత ప్రజలైతే దారుణమైన పరిస్థితులని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిపేలా కృషి చేయాలని వినతి పత్రంలో కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో తిరుపతి పార్లమెంట్ జిల్లా కోర్ కమిటీ సభ్యులుదువ్వూరు గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, గూడూరు నియోజక వర్గ కన్వీనర్ పాపా రెడ్డి పురుషోత్తమ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ పామంజి కృష్ణయ్య, బిజెపి సీనియర్ నాయకులు పాదర్తి కోటారెడ్డి, తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాలిచర్ల బైరప్ప, గూడూరు టౌన్ అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు, గూడూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు వేణుగోపాల్ రెడ్డి, వాకాడు మండల పార్టీ అధ్యక్షులు వల్లి ప్రసాద్, చిల్లకూరు మండలం ప్రధాన కార్యదర్శి గోను నాగార్జున, వాసు, కోట మండల ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు తదతరులు పాల్గొన్నారు.

# పదవికి విరమణ గాని ప్రజా సేవకు కాదు..!!

## ఎంపీపీ, జడ్పిటిసి వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు కొల్చారం మండలం ఎంపీపీ జడ్పిటిసి పదవి నేటితో ముగియడంతో వారికి చిరు సన్మాన కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్ కు మరియు జడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ కు శాలువతో పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో విజయవంతంగా ప్రజా సమస్యను పరిష్కరించడంలో ఒక వేదికగా వాడుకొని గౌరవ సభ్యులు విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని వారు తెలిపారు నిత్యం ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలు తో మాట్లాడి ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేశారన్నారు, మీరు చేసిన సేవ కేవలం పదవికి విరమణ గాని ప్రజా సేవకు కాదు అని నిత్యం ప్రజల ఉండి ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తీర్చే మరియు రానన్న రోజులలో మరెన్నో పదవులు ఆశించి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి తెలిపారు,





### - కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్ మాట్లాడుతూ

కొల్చారం మండలం ఏర్పాటుచేసిన ఎంపీపీ, జడ్పిటిసి వీడ్కోలు సమావేశంలో కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో కొల్చారం మండలంలోని ప్రజలందరికీ సేవ చేసే భాగ్యం నాకు దక్కిందన్నారు భవిష్యత్తులో మీ ఆశీస్సులు ఉంటే కొల్చారం మండలంలో మరింత అభివృద్ధి చేసి మీకు ఎల్లవేళల అందుబాటులో ఉండి మీకు రుణపడి ఉంటామని కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్ తెలిపారు ఈ ఐదు సంవత్సర కాలంలో నాకు సహకరించిన మండలంలో ఉన్న ఎంపీటీసీలు , సర్పంచులు, వార్డ్ నెంబర్లకు అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు ,

### - కొల్చారం జడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్

కొల్చారం మండలంలోని నేటితో జిల్లా పరిషత్ సభ్యుల కాలపరిమితి ముగియడంతో కొల్చారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న కొల్చారం జడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి ఉన్నదని ఆశపడం పదవి లేదని నిరశపడం పదవి ఉన్నా లేకున్నా ప్రజా సమస్యలపై నిత్యం పోరాడి ఉన్నత అధికారులకు దృష్టికి తీసుకెళ్లి సమస్యలను తీర్చే విధంగా తన వంతుగా కృషి చేస్తానని వారు తెలిపారు ఐదు సంవత్సరాల కాలంలో కొల్చారం మండలంలోని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో సంక్షేమ ఫలాలను అందించమన్నారు మరియు రానున్న రోజులలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆశీస్సులతో కొల్చారం మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకొని ముందుకు సాగాలని జడ్పిటిసి సభ్యురాలు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లారెడ్డి, కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు వార్డ్ మెంబర్లు కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలి

-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. శశి కుమార్



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) దేశ వ్యాప్తంగా గురువారం నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. శశి కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం గూడూరు సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) జాతీయస్థాయి పరీక్షలను నిర్వహించడంలో తీవ్రంగా విఫలమైందన్నారు. తీవ్రమైన అవకతవకలు, వ్యత్యాసాలు, భాధ్యతారాహిత్యంతో పరీక్షలు నిర్వహించారన్నారు. నీట్ పరీక్షా లీకేజ్ తెరవెనుక కుంభకోణం, నీట్ - పిజి పరీక్షను 12గంటల ముందు వాయిదా వేయడం, యూజిసి నెట్ పరీక్ష రద్దు చేయడం వంటి చర్యలు విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. నీట్ స్కామ్ పై సమగ్ర దర్యాప్తు నిర్వహిచంచి దోషులను కఠినంగా శిక్షించాలని దేశ వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు, విద్యార్థులు ఆందోళన చేస్తున్నారన్నారు. ఉన్నత విద్య మాత్రమే కాకుండా పాఠశాల విద్య పరిస్థితి కూడా దారుణంగా ఉందన్నారు. బీజేపీ పాలనలో విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో కోత విధించడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలల సంఖ్య తగ్గించారన్నారు. 2018-19, 2021-22 మధ్య దేశంలో 61885 పాఠశాలలు మూసివేశారన్నారు. దేశంలో విద్య, ప్రజాస్వామ్యంపై దాడికివ్యతిరేకంగా జూలై 4వ తేదీన దేశ వ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకూ విద్యాసంస్థల బంద్.కుఐక్యవిద్యార్థిసంఘాలుపిలుపునిచ్చాయన్నారు ఈ బంద్ లో అన్ని విద్యా సంస్థలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఎన్టీఏవ్యవస్థనురద్దుచేయాలన్నారుకేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలన్నారు. ఇటీవల నెట్, నీట్ పరీక్షలురాసినష్టపోయినవిద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పీహెచ్డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలు రాష్ట్రప్రభుత్వాలకుఅప్పగించాలన్నారు. ముంబై ఐఐటి నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘ నేతలపై అక్రమకేసులు,నిర్బంధాలుయూనివర్సిటీలో ప్రజాస్వామ్య అణిచివేత చర్యలుఆపాలన్నారు.దేశవ్యాప్తంగా పాఠశాలల మూసివేతను ఆపాలన్నారు. నీట్ పరీక్షా విధానాన్ని రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానంచేయాలన్నారు. ఆయా డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కృష్ణ డెల్టాకు పట్టిసీమ ఎత్తిపోతల నీరు

నాలుగు ఎత్తిపోతల పథకాలకు లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు





పోలవరం( ప్రశ్న న్యూస్) పోలవరం మండలంలోని పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేశారు మంత్రి నిమ్మల రామానాయుడు. మంగళవారం నాడు మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, కలెక్టర్ వెట్టి సెల్వి, వారు ఎత్తిపోతల పథకం వద్ద తొలుత పూజలు చేసి 4,5,6, పంపుల ద్వారా 1050 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ పట్టిసీమ ద్వారా కృష్ణ డెల్టా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు సమస్య పరిష్కారంతోపాటు మొదటి పంట ఖరీఫ్ కు సాగునీరు అందుతుందని అలాగే పట్టిసీమ నీరు కృష్ణ డెల్టాకు అందించడం ద్వారా శ్రీశైలం నుంచి కృష్ణకు రావలసిన నీరు రాయలసీమకు మళ్ళించడానికి అవకాశం కలుగుతుందన్నారు. అంతేకాకుండా పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా ఏలేరు రిజర్వాకి వెళ్లే నీరు స్టీల్ ప్లాంట్ కు, విశాఖకు తాగునీరు అందుతుందని తెలిపారు. పోలవారం ప్రాజెక్ట్ ఆలస్యం జరుగుతుంది కాబట్టే పట్టసీమను చేపట్టారు. దీని ద్వారా ఏటా 80 టీఎంసీల నీటి వినియోగం జరుగుతోందని గతంలో పట్టిసీమను మాజీ సీఎం జగన్ ఒట్టిసీమ అని ఎద్దేవా చేశారు.కానీ,ఇప్పుడు అదే బంగారమైందన్నారు. పట్టిసీమ పుణ్యమా అని కృష్ణా డెల్టాకు తాగు, సాగునీరు అందుతుందన్నారు.జగన్ పాలన అంతా విధ్వంసాలే. తాగునీటి వ్యవస్థను నిర్వీర్యం చేశారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ ఎం, సూర్య తేజ, ఆర్డీవో కె, అద్దయ్య,ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వరరావు,ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి,జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షుడు గుణపర్తి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ ప్రైవేటు పాఠశాలలో నోటుబుక్కులు పట్టుకున్న ఏబీవీపి విద్యార్థులు

## పాఠశాలలో పుస్తకాలు ఉన్న గదిని సీజ్ చేసిన మండల విద్యాశాఖ అధికారి






గద్వాల్ (ప్రశ్న న్యూస్) కేంద్రంలో కాకతీయ ప్రైవేట్ పాఠశాలలో అక్రమంగా నోటుబుక్కులు స్కూలు యూనిఫామ్స్ నిల్వ ఉంచాలన్న సమాచారంతో ఏబీవీపీ విద్యార్థులు పాఠశాల తనిఖీ చేయగా ఒక రూమ్ లో గదిలో నిబంధనలకు విరుద్ధంగా నోట్ బుక్స్ ఉన్నాయని గుర్తించి మండల విద్యాశాఖ అధికారికి సమాచారం ఇవ్వగా వారు అక్కడికి చేరుకొని కాకతీయ పాఠశాలలో ఒక గదిలో నిల్వ ఉంచిన పరిశీలించి నిబంధనల విరుద్ధంగా బుక్స్ ఉన్న గదిని సీజ్ చేయడం జరిగింది జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా నోట్ బుక్స్ యూనిఫార్మ్ ఇతర ఇతర సామాగ్రి విద్యార్థులకు అమ్మినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

# కలెక్టర్ చొరవతో వృద్ధుడికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్



పోలవరం ( ప్రశ్న న్యూస్) వృద్ధుడు తనకు పెన్షన్ అందలేదని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి ఫోన్ 9491041188 నెంబర్ కు వాట్సాప్ ద్వారా తెలియజేయగా కలెక్టర్ వెంటనే స్పందించి అధికారులను ఆదేశించడంతో గంటల వ్యవధిలో ఆ వృద్ధుడికి పెన్షన్ సచివాలయ సిబ్బంది పెన్షన్ అందించారు. వివరాలలోకి వెళితే పోలవరంనకు చెందిన సామజిక పెన్షన్ లబ్ధిదారు యు. వెంకటరమణమూర్తి జూన్, 29వ తేదీన ప్రమాదానికి గురవడంతో ఏలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ నాలుగు వేల రూపాయలతో పాటు గత మూడు నెలల బకాయిలతో 7 వేల రూపాయలు పెన్షన్ అందిస్తున్నది తెలిసి, తాను ఏలూరులో ఉండడంతో తనకు పెన్షన్ రాదేమోనని ఆందోళనతో జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి కి వాట్సాప్ ద్వారా తన తమస్యను తెలియజేసారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యుల పర్యటన సందర్భంగా పోలవరంలో పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ సదరు వాట్సాప్ సమాచారంపై వెంటనే స్పందించి ఏలూరులోని డీఆర్డీఏ ప్రాజెక్ట్ అధికారిని సదరు వెంకటరమణమూర్తి కి ఏలూరు ఆసుపత్రిలో పెన్షన్ అందించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు హుటాహుటిన స్పందించి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో యు.వెంకటరమణమూర్తి ని కలిసి సచివాలయ సిబ్బందిచే పెన్షన్ అందించారు. ఈ విషయంపై వెంకటరమణమూర్తి స్పందిస్తూ తనకు ఈ నెల పెన్షన్ అందుతుందో, లేదోనని ఆందోళన చెందానని, ప్రజల తమ సమస్యలను తన ఫోన్ నెంబర్ కు తెలియజేయవలసిందిగా దినపత్రికలలో జిల్లా కలెక్టర్ ప్రకటన చూసి వెంటనే తన ఫోన్ ద్వారా తన సమస్యను జిల్లా కలెక్టర్ వారి ఫోన్ తెలియజేసానని, తన సమస్యకు ఇంత త్వరగా పరిష్కారం లభిస్తుందని ఊహించలేదన్నారు. వెంటనే స్పందించి తన సమస్యను పరిష్కరించిన జిల్లా కలెక్టర్ కు వెంకటరమణమూర్తి తన కృతజ్ఞతలు తెలియజేసారు.

# మియాపూర్‌లో దారుణం.. రియల్ ఎస్టేట్ సేల్స్‌ట్రైనీ యువతిపై

# ఇద్దరు అత్యాచారయత్నం



**- కేసు నమోదు చేసిన పోలీసులు**

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మహిళల కోసం ప్రభుత్వం ఎన్ని చట్టాలు తీసుకువచ్చినా.. పోలీసులు కఠిన చర్యలు చేపట్టినా దారుణాలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా మియాపూర్ లో దారుణం జరిగింది. ఓ యువతిపై రియల్ ఎస్టేట్ సేల్స్ కంపెనీకి చెందిన ఇద్దరు ఎగ్జిక్యూటివ్‌లు అత్యాచార యత్నానికి పాల్పడ్డారు. ఉద్యోగం కోసం కడప నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఆమె ఉప్పల్‌లో నివాసం ఉంటూ.. మియాపూర్‌లోని ఓ రియల్ ఎస్టేట్ కంపెనీలో సేల్స్ ట్రైనీగా పనిచేస్తోంది. అదే కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లుగా పనిచేస్తున్న సంగారెడ్డి, జనార్దన్‌లు యువతికి సైట్ చూపిస్తామంటూ కారులో తీసుకెళ్లారు. సైట్‌కు వెళ్లిన తర్వాత అక్కడ సంగారెడ్డి,జనార్దన్ యువతిపై అత్యాచారానికి యత్నించారు.

వారి బారి నుంచి తప్పించుకున్న యువతి, ఉప్పల్ పోలీసులను ఆశ్రయించింది. జీరో ఎఫ్ఐఆర్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు అక్కడి నుండి మియాపూర్‌కు కేసు బదిలీ చేశారు. సీఐ దుర్గ రామలింగ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## సికింద్రాబాద్ మున్నూరు కాపు అసెంబ్లీ కాన్స్టెన్సీ సంఘం నిత్య అవసరకులు అందజేత




సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ నామాల గుండు చెందిన వ్యక్తి  మున్నూరు కాపు కుల సోదరుడు ఆకుల రాజు గత కొంత కాలంగా అనారోగ్యంతో  పక్షవాతంతో బాధపడుతున విషయని తెలుసుకొని  సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం అండగా నిలిచింది. ఆకుల రాజు కుటుంబానికి ఇంటికి నెల రోజులు సరిపడే నిత్యవసర సరుకులు మున్నూరు కాపు అధ్యక్షుడు లింగిశెట్టి హనుమంతరావు ,  జర్నలిస్ట్ మునూర్ చందు, అల్లం కిషన్ను,  కొత్త కల్పన సహకారంతో అందజేశారు. సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం  అధ్యక్షుడు లింగిశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ మున్నూరు కాపు పేద కుటుంబాలను ఆదుకోవటానికి ఎప్పుడు ముందు అడుగులో ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాచూరి ప్రదీప్ కుమార్, మామిడి బాలరాజు, షాకేల మధు, కొత్త కల్పన పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తా

**- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కి ప్రత్యేక దృష్టి సారించి మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ లో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు పనులను బుధవారం పరిశీలించారు.ఈ మేరకు కార్పొరేటర్ ను స్థానిక నాయకులు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన పాదయాత్రల ద్వారా ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు తెలుసుకొని జవాబుదారీగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. డివిజన్ లోని బస్తీలలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇప్పటికే దాదాపుగా పూర్తవ్వగా మిగిలిన బస్తీలలో అధునాతన సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. స్థానిక వాసులకు ఇబ్బంది కలగకుండా పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ఆఫ్జల్, సయ్యద్ నయీమ్,గోపాల్ యాదవ్, షఫీక్ అహ్మద్, రాజన్, వెంకటేష్, ప్రసాద్, నరేష్, ముకేష్ సింగ్, వేణు, నారాయణ,రామి రెడ్డి,నర్సింగ్ రావు, సుబ్రహ్మణ్యేశ్వర రావు, నీరజ రాణి,రెడ్డి,సింగ్, రామ్, సత్తర్, రమేష్, కశిం, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని అభివృద్ధి కోసమే ఖమ్మం ఎడ్యుకేషనల్ టూర్(అవగాహన సదస్సు).

**మంథని మున్సిపల్ చైర్మన్ రమ సురేశ్ రెడ్డి.**





మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడానికి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ల సూచనలతో మంథని మున్సిపల్ కి సంబంధించిన పాలకవర్గం. మున్సిపల్ సిబ్బంది ఖమ్మం మున్సిపల్ అభివృద్ధి కి సంబంధించిన ఎడ్యుకేషనల్ టూర్ ను ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మంలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను  వాటి నిర్వహణకు సంబంధించిన విధివిధానాలను పూర్తిస్థాయిలో తెలుసుకునేందుకు ఈ టూర్ ఎంతగానో ఉపయోగపడుతుందని అక్కడ నిర్మించిన ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ ను సైతం వారు పరిశీలించారు. రోడ్లు,డ్రైనేజీలు,మినీ ట్యాంక్ బండ్ల నిర్మాణం మొదలగు వంటి అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ సైతం అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం తరహాలోనే త్వరలోనే మంథనిలో నిర్మించబోతున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈ టూర్ ఎంతగానో ఉపయోగపడుతుందని అక్కడ జరుగుతున్న పనులను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకొని మంథనిలో అమలు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు చోప్పకట్ల హనుమంతు, గుండ విజయలక్ష్మి, నక్క నాగేంద్ర లతోపాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-బిఆర్ఎస్ నాయకులు ధాత్రినాథ్ గౌడ్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని బిఆర్ఎస్ నాయకులు నిమ్మల ధాత్రినాథ్ గౌడ్ కోరారు. అంబేద్కర్ నగర్ కాలనీ వాసుల సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై ధాత్రినాథ్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ మేరకు అంబేద్కర్ నగర్ కాలనీలో స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని,కాలనీలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్,కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీని వినతి పత్రంలో కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలు అసంపూర్తిగా మిగిలిపోయిన స్మశాన వాటిక పనులను త్వరలోనే అభివృద్ధి చేస్తామని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు, స్మశాన వాటికను అన్ని హంగులతో సకల సౌకర్యాలతో తీర్చిదిద్దుతామని  చెప్పారు. స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని,స్నానపు గదులు,మంచి నీటి వసతి,దాహన సంస్కరణ వాటిక,సీసీ రోడ్లు వంటి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని,అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు నాగరాజు, గోపాల్, కేశవ్, బాబీ,సీతారాం,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అభివృద్ధికి కృషి చేస్తా

**- ఎంఐజీ కాలనీలలో పెట్రోలింగ్ పెంచి**

**ఆకతాయిలపై నిఘా పెంచాలి**

**- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



కూకట్ పల్లి ( ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ ఎంఐజీ కాలనీలో ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్ అన్నారు. స్థానిక డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీలోని ఎంఐజీ పార్క్ వసతుల కల్పన కోసం జీహెచ్ఎంసీ ఏఈ పవన్ తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ కాలనీలోని రాత్రి సమయాల్లో ఆకతాయిలు పార్క్ సమీప పరిధిలో కొందరు ఆకతాయిలు తాగిన మైకంలో అరుపులు, కేకలు చేస్తూ అలజడి సృష్టిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని కాలనీవాసులు కార్పొరేటర్ కు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సతీశ్ గౌడ్ సనత్ నగర్ సీఐ పురుషోత్తంరెడ్డికి ఫోన్ చేసి పార్కులో ఆకతాయిల ఆగడాల నివారణకు గస్తీలను ముమ్మరం చేయాలని కోరారు. సీఐ పురుషోత్తంరెడ్డి పెట్రోలింగ్ ను మరింత ముమ్మరం చేస్తానని, ఆకతాయిల కదలికలను గుర్తించడం కోసం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో ఎక్కడైనా సరే సమస్యలుంటే తన దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని కార్పొరేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమంతరావు, సాంబశివారెడ్డి, వినయ్, ఉమావతిగౌడ్, జ్యోతిగౌడ్, పుతిలీ బేగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నూతన ఉపాధ్యాయులకు సన్మానం



మంథని (ప్రశ్న న్యూస్) రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఇటీవల బదిలీపై వచ్చిన నూతన ఉపాధ్యాయులను తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆమె కోరారు. హెచ్. ఎం బి. శ్యామ్(విలోచవరం), ఉపాధ్యాయులు బి .తిరుపతి(బేగంపేట), డి.సమ్మయ్య(ఓడేడు), ఆర్. సదయ్య(పోతారం), కే. రాజమౌళి(ఎల్కలపల్లి) నుండి బదిలీపై రాగ, వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కనకం స్వామి, ఏ.మురళయ్య,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేనిది.. ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సాధించింది

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**



కూకట్ పల్లి ( ప్రశ్న న్యూస్) విపక్షాలు చేస్తున్న విమర్శలకు చెక్ పెట్టేలా కాంగ్రెస్ సరికొత్త ప్రణాళికలతో ముందుకు వెళుతోందని ఆ దిశగా హైదరాబాద్‌లో రహదారుల విస్తరణ, ఇతర అవసరాలకు రక్షణ శాఖ భూములు 2500 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేసిందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తెలిపారు. ముఖ్యమంత్రి వినతికి తెలంగాణ ప్రభుత్వానికి భూములను అప్పగించేందుకు కేంద్ర రక్షణ శాఖ ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేయటం హర్షించదగ్గ విషయమని సత్యం శ్రీరంగం తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలకు, తెలంగాణ అభివృద్ధి పట్ల ఆయన నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల కోసం రక్షణ శాఖ భూములను సాధించారని, కంటోన్మెంట్ ను మిలట్రీ పరిధి నుండి మినహాయింపుకు తెచ్చారని వెల్లడించారు. ?తాజాగా స్మార్ట్ సిటీల కాలపరిమితిని వచ్చే ఏడాది మార్చి వరకు పొడిగింపు సాధించారని, పదేళ్లలో కేసీఆర్ చేయలేనిది, ఆరు నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధించారని అన్నారు. పనిమంతుడికి, మాటల మాంత్రికుడికి తేడా ఇదేనని అన్నారు. అభివృద్ధి పట్ల అంకితభావంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఆరు నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమి లేదంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలకు చెక్ పెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త వ్యూహాలతో, సరికొత్త ప్రణాళికలతో ముందుకు వెళ్తుందని, విపక్షాల విమర్శలకు ఆస్కారం లేకుండా చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ ని ఘనంగా సన్మానించిన ఉద్యోగ జేఏసీ నాయకులు .



మంథని ( ప్రశ్న న్యూస్) తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ టీఎన్జీవో టీజీఓ యూనియన్ ఆధ్వర్యంలోశ్రీ వడ్డేపల్లి రామచందర్ నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ ను ఘనంగా సన్మానించడం జరిగింది పెద్దపెల్లి జిల్లా కు ఈ పదవి రావడం హర్షించదగ్గ విషయం అని జేఏసీ చైర్మన్ అన్నారు ఉద్యోగుల గురించి మాట్లాడుతూ ఉద్యోగులను పై స్థాయి అధికారులు ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఎంప్లాయ్ జేఏసీచైర్మన్ బొంకూరి శంకర్ కో చైర్మన్ తూము రవీందర్  ఉపాధ్యక్షులు ఎడ్ల కొమురయ్య ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహేందర్ రెడ్డి రాజేష్ ప్రవీణ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే జాబ్ క్యాలెండర్ ని ప్రకటించండి

**బహుజన సమాజ్ పార్టీ గద్వాల**

**నియోజకవర్గ ఇన్చార్జి బండారి ఎస్ రాజు**



గద్వాల(ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి  జాబ్ మేళలు అంటూ నిరుద్యోగులని మభ్యపెట్టి ప్రయత్నం చేస్తుందని బహుజన  సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బండారి ఎస్ రాజ్ నిమర్శించారు బుధవారం జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు సరూర్నగర్ హైదరాబాద్ స్టేడియంలో నిర్వహించిన యూత్ డిక్లరేషన్ సభలో నాటి టిపిసిసి అధ్యక్షుడు నేటి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి  వచ్చాక ప్రతి సంవత్సరం జూన్ 2వ తేదీ కల్లా కాళీ ఉద్యోగుల జాబ్  క్యాలెండర్ని ప్రకటించి సెప్టెంబర్ 17వ తేదీ లోపు నియకాలు పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎస్ రాజ్ డిమాండ్ చేశారు అదేవిధంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలతో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బ్యాక్ లగ్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచిన జాబ్ క్యాలెండర్ ప్రకటించకుండా ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయకుండా కాలయాపన  చేస్తుందని ధ్వజమెత్తారుఈ కార్యక్రమం లో బిఎస్పీ సీనియర్ నాయకులు వంశీ, మల్దకల్ మండలం ఉపాధ్యక్షులు రాజు మల్దకల్ మండలం ప్రధాన కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు

ప్రజాప్రశ్న

హైదరాబాద్, గురువారం 4, జులై 2024

# ఇంకా రాని ఏకాభిప్రాయం

పదవులు ఇవ్వాలనుకున్నారు. కానీ వారికి ఇస్తే సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు సరిపోవడం లేదు. దీంతో ఇప్పటికిప్పుడు కేబినెట్ విస్తరణ విషయాన్ని పక్కన పెట్టడం మంచిదని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పుడే పార్టీలో చేరికల అంశం గందరగోళానికి కారణం అవుతోంది. పార్టీలో చేరుతున్న బీఆర్ఎస్ నేతల వల్ల ఇప్పటికే ఉన్న క్యాడర్ డిస్టర్బ్ అవుతోంది. ఇప్పుడు మంత్రి వర్గ విస్తరణ చేస్తే పదవులు రాని వారి వల్ల మరింతగా సమస్యలు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

మొదట్లోనే అన్ని పదవలు భర్తీ చేసి ఉంటే ఈ పాటికి అతా సర్దుకునేది. కానీ లోక్ సభ ఎన్నికల్లో మంచి పనితీరు కనబరిచిన వారికి పదవుల్లో ప్రాధాన్యం ఇస్తామని సంకేతాలు పంపడం కోసం వాటిని ఖాళీగా ఉంచారు. కానీ లోక్ సభ ఎన్నికల్లో అనుకున్నంతగా ఫలితాలు రాలేదు. పదమూడు స్థానాలు వస్తాయనుకుంటే ఎనిమిది స్థానాలకే పరిమితమయ్యారు. తనకు అప్పగించిన టాస్క్ పూర్తి చేశానని తనకు మంత్రి పదవి కావాల్సిందేనని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పట్టుబడుతున్నారు ఇప్పటికే ఆయన సోదరుడు మంత్రిగా ఉన్నారు. ఇలాంటి సమస్యలు చాలా ఉన్నాయి. ఇక నామినేటెడ్ పోస్టుల విషయంలోనూ ఇబ్బందికర వాతావరణం కనిపిస్తోంది. పార్టీ కోసం కష్టపడిన వారికి ఇవ్వాలన్నా సాధ్యం కావడం లేదు. ఒక్కో నేత ఒక్కో పేరును సూచించడం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయి. అందుకే గతంలో ప్రకటించిన నామినేటెడ్ పోస్టులకు కూడా ఇంకా జీవో జారీ చేయలేదు. హైకమాండ్ వద్ద లాబీయింగ్ చేసుకునే నేతుల కూడా ఎక్కుగా ఉన్నారు. ఆ వైపు నుంచి వచ్చే ఒత్తిళ్ల కారణంగా పార్టీ కోసం పని చేసిన వారికి టిక్కెట్లు త్యాగం చేసిన వారికి పదవులు ఇవ్వలేకపోతున్నారు.

# విభజన సమస్యల పరిష్కారం అంత సులువా.?

ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఏపీ ఫారెస్ట్ అకాడమీ, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ,ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ వంటి 107 శిక్షణా సంస్థలు ఉన్నాయి. రిటైర్డ్ బ్యూరోక్రాట్ షీలా భిడే నేతృత్వంలోని నిపుణుల కమిటీ షెడ్యూల్ 9,10 షెడ్యూల్ సంస్థల విభజనపై సిఫార్సులు చేసినప్పటికీ, ఈ అంశం అపరిష్కృతంగానే ఉంది. విభజన తర్వాత విద్యుత్ సరఫరాకు సంబంధించి బకాయిల చెల్లింపు విషయంలో కూడా రెండు రాష్ట్రాల మధ్య చర్చలు ముందుకు సాగలేదు. అలాగే ప్రభుత్వ ఆధీనంలోని రోడ్డు రవాణా సంస్థ ఆస్తులపై రెండు రాష్ట్రాల మధ్య విభేదాలు ఒక కొలిక్కి రాలేదు. రాజధాని నగరమైన హైదరాబాద్‌లో ఉన్న ఆర్టీసీ ఆస్తుల్లో వాటా కావాలని ఏపీ కోరిందని, దానికి టీఎస్ఆర్టీసీ నిరాకరించింది. హైదరాబాద్ నగరంలోని ఆర్టీసీ ఆస్తులు తెలంగాణకు చెందినవేనని తెలంగాణ గడ్డపై ఉన్న ఆస్తుల్లో ఏపీకి వాటా ఎలా ఇస్తారని తెలంగాణ ప్రభుత్వం ప్రశ్నిస్తోంది.

## పరిష్కారం అయింది ఒక్క ఢిల్లీ ఏపీ భవన్ సమస్య మాత్రమే

ఈ ఏడాది మార్చి నెలలో కేంద్రం రెండు రాష్ట్రాలకు భూ కేటాయింపులు చేయడంతో ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌పై వివాదం సద్దుమణిగింది. విభజన చట్టం ఆధారంగా 58:42 ప్రకారం రెండు రాష్ట్రాలు భవన్ ఆస్తులు పంచుకున్నాయి. అశోకా రోడ్డుతో పాటు శ్రీమంత్ మావరావు సింధియా మార్గ్ లో కలిపి రెండు రాష్ట్రాలకు ఉమ్మడిగా 19. 733 ఎకరాల భూమి ఉంది. అశోకా రోడ్డులోని 8. 726 ఎకరాల్లో ఏపీ-తెలంగాణ భవన్ ఉంది. ఉమ్మడి భవన్ లో ఏపీ వాటా 4.3885 ఎకరాలు (విలువ రూ.1,703.6 కోట్లు), తెలంగాణ వాటా 4.3375 ఎకరాలు (రూ.1,694.4 కోట్లు)గా ఉంది. 0.511 ఎకరాల రోడ్డులో రెండు రాష్ట్రాలకు చెరో 0.2555 ఎకరాలు (రూ.160 కోట్లు) ఉంది. ప్రస్తుతం తెలంగాణ కింద ఉన్న గోదావరి బ్లాక్ 4.082 ఎకరాలు (రూ.1,614.40 కోట్లు), నర్సింగ్ హాస్టల్ 3. 367 ఎకరాలు (రూ.1,318 కోట్లు) ఉంది. ఏపీ కింద ఉన్న శబరి బ్లాక్ 4.133 ఎకరాలు (రూ.1,623.60 కోట్లు), పటౌడీ హౌస్ లోని 7.640 ఎకరాలు (రూ.2,394 కోట్లు) ఉంది. శ్రీమంత్ మాధవరావు సింధియా మార్గ్ లో 7.640 ఎకరాల విస్తీర్ణంలోని పటౌడీ హౌస్ వేరుగా ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య తుది పరిష్కారం కోసం వేచి చూస్తున్న సమస్యల్లో ఉద్యోగుల బదిలీ అంశం ఇప్పటికీ తేలలేదు. ఏపీకి కేటాయించిన 144మంది తెలంగాణ ఉద్యోగులు ఇంకా అక్కడే పనిచేస్తున్నారు. వారు తమను తెలంగాణకు పంపాలని కోరుతున్నారు.

## పదేళ్లుగా ప్రయత్నాలు అంతంత మాత్రమే

విభజన సమస్యల పరిష్కారానికి పదేళ్లుగా జరిగిన ప్రయత్నాలు అంతంత మాత్రమే. 2014లో తెలంగాణలో బీఆర్ఎస్, ఏపీలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడ్డాయి. ఆస్తుల పంపకానికి అప్పటి గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రాజ్ భవన్ కేంద్రంగా కొన్ని సమావేశాలు జరిగాయి. కానీ గవర్నర్ తెలంగాణ వైపు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఏపీ ప్రభుత్వం ఆరోపిస్తూ దూరం జరిగింది. పరిపాలన అమరావతికి మార్చుకోవడంతో సెక్రటేరియట్ లో ఏపీకి కేటాయించిన భవనాలు ఇవ్వాలని కేసీఆర్ ఒత్తిడి చేశారు. దానికి చంద్రబాబు అంగీకరించలేదు. అన్ని సమస్యలూ ఒకే సారి పరిష్కరించుకుందామన్నారు. తర్వాత ఏపీలో ప్రభుత్వం మారింది. జగన్ సీఎం అయ్యారు. కానీ కేసీఆర్ రెండో సారి సీఎం అయ్యారు. విజయవాడలో జరిగిన జగన్ ప్రమాణ స్వీకార ఉత్సవానికి కేసీఆర్ హాజరయ్యారు. తమ మధ్య బేసిన్లు, బేషజాలు ఉండవని ప్రకటించారు.దీంతో సమస్యలన్నీ పరిష్కారమవుతాయని అనుకున్నారు. కనీ సెక్రటేరియట్ లో ఏపీకి కేటాయించిన భవనాలను తెలంగాణకు ఇచ్చేశారు జగన్. కానీ ఆ తర్వాత ఒక్క విభజన సమస్యపైనా చర్చ జరగలేదు. రాజకీయంగా కేసీఆర్, జగన్ మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ రాష్ట్ర సమస్యల అంశంపై చర్చించేందుకు ఇరు రాష్ట్రాల సీఎంలు ఆసక్తి చూపలేదు. ఒకరి, రెండు సార్లు సమావేశాలు జరిగినా అవి రాజకీయ కోణంలోనే జరిగాయి.

## రాజకీయంగా సున్నితం

## - భావోద్వేగాలు రెచ్చగొట్టేందుకు విపక్షాలు రెడీ

## మరి పరిష్కారం సులువేనా.?

విభజన సమస్యల పరిష్కారం అంత సులువు కాదు. ఎలాంటి పరిష్కారానికి వచ్చినా ప్రజల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టడానికి విపక్ష పార్టీలు రెడీగా ఉంటాయి. తెలంగాణ ఆస్తులను ఏపీకి అప్పగించడానికి రేవంత్ రెడ్డి రెడీ అయ్యారని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో విమర్శలు ప్రారంభించేసింది. ఆస్తుల పంపకానికి చట్ట ప్రకారం నిర్ణయం తీసుకున్నా ఇలాంటి ప్రచారాల వల్ల రాజకీయంగా నష్టం జరుగుతుందన్న ఉద్దేశంతో ఎలాంటి ముందడుగు వేయలేని పరిస్థితులు ఉన్నాయి. మరి ధైర్యంగా ఇద్దరు నేతలు ఓ పరిష్కారానికి వస్తారా లేదా అన్నదే కీలకం. అదే జరిగితే.. ఓ అద్భుతం అనుకోవచ్చు. కానీ ఒక్క సమావేశంతో ఏదీ అవదని సానుకూలంగా ఉంటే మరికొన్ని సమావేశాల తర్వాత అయినా పరిష్కారం లభిస్తుందన్న ఆశతో ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయనుకోవచ్చు.

# జగన్ కేసులో ట్విస్ట్

## సుప్రీంకోర్టులో రఘురామ కూడా మరో పిటిషన్

జగన్ కేసుల విచారణ వేగంగా సాగడం లేదని ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయాలని మాజీ ఎంపీ, ప్రస్తుత ఉండి ఎంపీ రఘురామకృష్ణరాజు కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.

ఎందుకు ఆలస్యమవుతోందని సుప్రీంకోర్టు సీబీఐని ప్రశ్నించింది. నిందితులు వరుసగా వివిధ రకాల పిటిషన్లు వేయడం వల్లనే ఆలస్యం అవుతుందని సీబీఐ తెలిపింది. లోయర్ కోర్టులో వాయిదాలతో తమకు సంబంధం లేదని సీబీఐ తరపు న్యాయవాది న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఇంతకాలం నుంచి ఒక్క డిశ్చార్జ్ పిటిషన్ అన్నా పరిష్కరించారా అని సుప్రీంకోర్టు ధర్మాసనం అప్పట్లో ప్రశ్నించింది.

## అక్రమాస్తుల కేసుల్లో మొత్తం ఈడీ, సీబీఐ ఇరవై చార్జిషీట్‌లు దాఖలు

జగన్ క్విడ్ ప్రోకోకు పాల్పడ్డారని పేర్కొంటూ హైకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ, ఈడీలు మొత్తం 20 చార్జిషీట్‌లు దాఖలు చేశాయి. ఈ కేసులపై సీబీఐ కోర్టులో గత 12 ఏళ్లుగా విచారణ కొనసాగుతూనే ఉంది. ఆయా చార్జిషీట్ల నుంచి తమను తప్పించాలని కోరుతూ జగన్, విజయసాయిరెడ్డి సహా ఇతర నిందితులు దాఖలు చేసిన 130 డిశ్చార్జి పిటిషన్‌లపై తీర్పు వెల్లడి కాలేదు. తీర్పు చెప్పాల్సిన రోజున జడ్జి బదిలీ అయ్యారు. ఈ కారణంగా మళ్లీ మొదటి నుంచి కేసులను తాజా సీబీఐ కోర్టు జడ్జి వింటున్నారు.

## మళ్లీ మొదటి నుంచి డిశ్చార్జ్ పిటిషన్లపై వాదనలు వింటున్న కొత్త జడ్జి

తీర్పు వెలువరించాల్సిన సమయంలో బదిలీ కావడంతో ఆయన కేసులను తిరిగి ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. కొత్త జడ్జి మళ్లీ ఈ కేసులను మొదటి నుంచి వినాల్సిన అవసరం ఏర్పడింది. కేవలం డిశ్చారి పిటిషన్‌లకే దశాబ్దకాలం పడితే ప్రధాన కేసులు ఎప్పుడు విచారణకు వస్తాయి? ఎప్పుడు శిక్షలు పడతాయి? అన్న అనుమానాలు పిటిషనర్లు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు రోజువారీ విచారణ చేపట్టాలని హైకోర్టు ఆదేశించడంతో డిశ్చార్జి పిటిషన్లపై విచారణ వేగంగా సాగే అవకాశం ఉంది. ఆ తర్వాత చార్జిషీట్లపై ట్రయల్ ప్రారంభమవుతుందని న్యాయవర్గాలు చెబుతున్నాయి.

# అమరావతిలో జగన్ విధ్వంసం

వరల్డ్ బ్యాంక్ దీనిని ఓ కేస్ స్టడీగా చూపించిందన్నారు. ల్యాండ్ పూలింగ్‌లో భాగంగా రాజధానికి భూమి ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం కలిగేలా వ్యవహరించామన్నారు.

## రాజధాని రాష్ట్రం మధ్యలో ఉండాలని జగన్ ఆనాడు చెప్పారు

రాజధాని రాష్ట్రం మధ్యలో ఉండాలని జగన్ ఆనాడు చెప్పారని ఇక్కడ ఇల్లు కూడా కట్టుకున్నారని కానీ ఆ తర్వాత ఆయన ఏం చేశారో అందరూ చూశారని విమర్శించారు. రాజధాని నిర్మాణానికి బ్యాంకులు ముందుకు వచ్చి మన రాజధాని ప్రాజెక్టుకు మద్దతు ఇచ్చారన్నారు. రాజధాని నిర్మాణం కోసం సింగపూర్ మాస్టర్ ప్లాన్ ఇచ్చిందన్నారు. సింగపూర్‌తో ఎంవోయూ కూడా కుదుర్చుకున్నట్లు చప్పారు. సీడ్ క్యాపిటల్ ఏరియాతో పూర్తి వివరాలతో మాస్టర్ ప్లాన్ ఇచ్చినట్లు తెలిపారు. మొత్తం 9 నగరాలను అమరావతిలో ఏర్పాటు చేశామన్నారు. సెంటిమెంట్ , పవిత్రమైన లక్ష్యంతో రాజధానిగా అమరావతి నిర్మాణం ప్రారంభించామన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమదూరంలో ఉంటుందనే అమరావతిని రాజధానిగా ఖరారు చేశామన్నారు. దీనిని ప్రతి ఒక్కరు అంగీకరించి తీరాల్సిందేనని అన్నారు.

## శాస్త్రీయంగా ఆలోచించే అమరావతి నిర్మాణం

శాస్త్రీయంగా ఆలోచించి అమరావతిని రాజధానిగా నిర్ణయించామన్న చంద్రబాబు దీనికి కులం అవసరమా.? అని ప్రశ్నించారు. భవిష్యత్ ను కాంక్షించే ఎవరూ రాజధానిగా అమరావతిని వ్యతిరేకించరని స్పష్టం చేశారు. కరుడుగట్టిన ఉగ్రవాది సైతం అమరావతికి ఒకే చెప్పి తీరాల్సిందేనని వ్యాఖ్యానించారు. అందరి అభిప్రాయం, నిపుణుల సలహాలతోనే నిర్ణయం తీసుకున్నా ఉద్దేశపూర్వకంగా అమరావతి రాజధానిని వ్యతిరేకించారన్నారు. రామోజీరావు కూడా రీసెర్చ్ చేసి తనకు అమరావతి పేరునే సూచించారన్నారు. దీనికి కేబినెట్ నుంచి ప్రజల వరకు అందరి ఆమోదం లభించిందన్నారు. రాజధానికి శంకుస్థాపన చేసిన సమయంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామం నుంచి నీరు, మట్టిని, దేశంలోని ప్రతి పుణ్యక్షేత్రం నుంచి నీరు, మట్టిని తీసుకువచ్చామన్నారు. ప్రధాని మోదీ పార్లమెంట్ సాక్షిగా యమునా నీటిని, మట్టిని తీసుకువచ్చారన్నారు. అమరావతికి ప్రధాని మోదీ ఫౌండేషన్ వేశారని రాజధానికి సహకరిస్తామని చెప్పారన్నారు. అమరావతికి పార్లమెంట్ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారన్నారు.

## ఐదేళ్ల విధ్వంసంతో భారీ నష్టం

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక రాజధానిపై చర్చ జరగాలనే ఈ అంశంపై శ్వేతపత్రం విడుదల చేశామన్నారు చంద్రబాబు. వైసీపీ నేతలు మట్టిని తవ్వారు కానీ అమరావతి మట్టిని మాత్రం తాకలేకపోయరని తెలిపారు. హైదరాబాద్ లో సిటీ నిర్మాణం చేసినప్పుడు అన్ని అంశాలను పరిశీలించి నగర అభివృద్ధి కోసం ప్రణాళికతో ముందుకు వెళ్లామన్నారు చంద్రబాబు. తాను ఉత్తరాది వైపు నుంచి హైదరాబాద్ విస్తరణకు పూనుకుంటే చాలామంది అభ్యంతరం వ్యక్తం చేశారన్న ఆయన అక్కడే డెవలప్ మెంట్ అవుతుందని చెప్పి ముందుకు వెళ్ళినట్లు గుర్తు చేశారు. అమరావతి చరిత్ర సృష్టించే నగరమన్నారు. శాతవాహనుల కాలంలోనే అమరావతి కేంద్రంగా పాలన జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎటు చూసినా సమదూరం ఉన్న ఏకైక ప్రాంతం అమరావతి అన్నారు. అందుకే దీనిని రాజధానిగా నిర్ణయించినట్లు చెప్పారు. బుద్ధి జ్ఞానం ఉన్న ఏ వ్యక్తి కూడా రాజధానిగా అమరావతిని వ్యతిరేకించరన్నారు. కరడుగట్టిన ఉగ్రవాది కూడా అమరావతిని అంగీకరిస్తారన్నారు. బ్రిటిష్ మ్యూజియంలో అమరావతికి ఓ గ్యాలరీ ఉందన్నారు.

## వీడియో ప్రదర్శన

జగన్ ప్రభుత్వంలో జరిగిన విధ్వంసంపై చంద్రబాబు వీడియో ప్రదర్శించారు. 2019లో ఎక్కడ పనులు ఆగిపోయాయో 2024లో అక్కడ పరిస్థితి ఎలా ఉందో చూపించారు. జరిగిన విధ్వంసం చూపించేటప్పుడు వాటి గురించి చెప్పేటప్పుడు చంద్రబాబు భావోద్వేగానికి గురయ్యారు.

# తెలంగాణలో 213 మంది ఖైదీల విడుదల

ఖైదీల విడుదల కోసం వారివారి కుటుంబసభ్యులు దరఖాస్తులు ఇచ్చారన్నారు. వారి వినతులను దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్ రెడ్డి ఒక హై లెవెల్ కమిటీని ఏర్పాటు చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం గైడ్‌లైన్స్ ప్రకారం ఈ హైలెవెల్ కమిటీ ఒక లిస్ట్ తయారు చేసిందని వివరించారు. ఆ లిస్ట్‌ను కేబినెట్‌కు పంపామని కేబినెట్ ఆమోదం పొందిన తరువాత గవర్నర్ కూడా ఆమోదించారని డీజీ తెలిపారు. దీంతో ఖైదీల విడుదలకు హోంశాఖ సెక్రటరీ నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. దీంతో 205 మంది యావజ్జీవ కారాగర శిక్ష అనుభవించిన ఖైదీలు 8 మంది స్వల్ప కాలిక శిక్ష పడిన ఖైదీలు విడుదలవుతున్నారని డీజీ సౌమ్య మిశ్రా తెలిపారు. విడుదలవుతున్న ఖైదీలందరికీ జీవితంలో ఇది రెండో అవకాశం అని ఈ అవకాశాన్ని ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జైళ్లలో కేవలం శిక్ష మాత్రమే కాదు శిక్షణ కూడా ఇచ్చామన్నారు. ఖైదీలకు పలు వృత్తి విద్య నైపుణ్యాలలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. జైలులో ఖైదీలు తయారు చేసే వస్తువులకి మార్కెట్‌లో డిమాండ్ ఉందన్నారు. జైలుకు వచ్చిన వారిలో నిరక్షరాస్యులను సైతం అక్షరాస్యులుగా మార్చమని తెలిపారు. జైలులో చదువుకుని కొందరు ఖైదీలు పట్టభద్రులు అయ్యారని గోల్డ్ మెడల్ కూడా సాధించారని డీజీ చెప్పుకొచ్చారు. కాగా ఖైదీలు విడుదల అయ్యాక వారికి ఉపాధి ఎలా? అనే అంశంపై సీఎం, గవర్నర్ అడిగారని డీజీ సౌమ్య మిశ్రా తెలిపారు. 70 మంది ఖైదీలకు జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంకుల్లో ఉపాధి కల్పించామన్నారు. శిక్షకాలంలో ఇస్తున్న జీతం కంటే ఎక్కువ జీతం ఇస్తున్నామని తెలిపారు. ముగ్గురు మహిళా ఖైదీలకు జైళ్ల శాఖ స్టోర్లలో ఉద్యోగాలిచ్చామని డీజీ తెలిపారు. ఇప్పటి వరకు విడుదలైన ఖైదీలలో మూడో వంతు ఖైదీలకు ఉపాధి కల్పించామని వివరించారు.

అంతేకాదు జైలు నుంచి విడుదలయ్యాక ఉపాధి దొరక్కపోతే ఖైదీలు తమను సంప్రదించొచ్చని ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తామని డీజీ సౌమ్య మిశ్రా తెలిపారు. కొంతమంది మహిళా ఖైదీలు తమకు కుట్టు మిషన్ ఇస్తే ఉపాధి పొందుతామని అడిగారన్నారు. అడిగిన వారందరికీ కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. విడుదలైన ఖైదీలు మంచి పౌరులుగా ఉండి సమాజ సేవలో పాలుపంచుకోవాలని సూచించారు డీజీ. విడుదలవుతున్న ఖైదీల పట్ల కుటుంబం, సమాజం సానుభూతితో ఉండాలని డీజీ కోరారు. విడుదలవుతున్న ఖైదీలకు ఇదే ఆఖరి అవకాశం అని సున్నితంగా హెచ్చరించారు కూడా. అలాగే జైలు నుంచి విడుదలవుతున్న ఖైదీలకు తమ స్వగ్రామాలకు వెళ్లడానికి ఉచిత రవాణా సౌకర్యం కూడా కల్పించామన్నారు.

## విడుదలైన ఖైదీలు పాటించాల్సిన రూల్స్ ఇవే..!

విడుదలైన ఖైదీలకు జైలు అధికారులు కొన్ని రూల్స్ పెట్టారు. ప్రతి ఖైదీ బయటకు వెళ్లిన తర్వాత శాంతియుతంగా సత్ప్రవర్తన కలిగి ఉంటానని లేదంటే తిరిగి శిక్ష అనుభవిస్తానని చెప్తూ రూ.50 వేలకు వ్యక్తిగత పూచికత్తుతో బాండ్ ఇవ్వాల్సి ఉంటుంది. గతంలో విధించిన శిక్షాకాలం పూర్తయ్యే వరకు ప్రతి 3 నెలలకు ఒకసారి వారి గ్రామ పరిధిలోని పోలీస్ స్టేషన్?లో హాజరుకావల్సి ఉంటుంది. మళ్లీ ఏదైనా నేరం చేస్తే రద్దు చేసిన శిక్ష తిరిగి అమలు చేస్తారు. జిల్లా అధికారి సదరు ఖైదీని గమనిస్తూ ఉండడంతో పాటు ఆ ఖైదీ విడుదలైన జైలుకు ఆరు నెలలకోసారి రిపోర్టు ఇవ్వాల్సి ఉంటుంది.

## జైళ్ళ వారీగా విడుదల అవుతున్న ఖైదీల వివరాలు..

చర్లపల్లి కేంద్ర కార్యాలయం- 61
హైదరాబాద్ కేంద్ర కారాగారం- 27
వరంగల్ కేంద్ర కారాగారం -20
చర్లపల్లి ఓపెన్ ఎయిర్ జైలు- 31
మహిళల ప్రత్యేక కారాగారం -35
సంగారెడ్డి కేంద్ర కారాగారం-1
నిజామాబాద్ కేంద్ర కారాగారం- 15
మహబూబ్‌నగర్ జిల్లా జైలు- 2
నల్గొండ జిల్లా జైలు- 4
ఆదిలాబాద్ జిల్లా జైలు- 3
కరీంనగర్ జిల్లా జైలు- 7
ఖమ్మం జిల్లా జైలు- 4
ఆసీఫాబాద్ స్పెషల్ సబ్ జైలు- 3

# కాంగ్రెస్‌లోకి కేకే

పోటీ చేయాలన్న ప్రయత్నం కూడా చేయలేదు. కానీ ఆయనకు పదవులు మాత్రం వస్తూనే ఉన్నాయి. తెలంగాణ ఉద్యమం తర్వాత తెలంగాణ ఏర్పాటు తర్వాత పరిస్థితి మారిపోవడం కాంగ్రెస్ బలహీనపడటంతో ఆయన బీఆర్ఎస్ లో చేరారు. ఆయనకు మంచి పదవి ఇచ్చి కేసీఆర్ ప్రాధాన్యం ఇచ్చారు. ఇప్పుడు బీఆర్ఎస్ అధికారం పోగానే ఆయన పార్టీ మారిపోయారు

# ఎన్నో తట్టుకుని నిలబడ్డాం

అలవోకగా దాటుకుంటూ ప్రజాదరణను మరింతగా పొందుతూ ముందడుగు వేస్తుందని కేసీఆర్ పునరుద్ఘాటించారు.

## ప్రమాదంలో తెలంగాణ అస్థిత్వం

తెలంగాణ అస్థిత్వమే ప్రమాదంలో పడిన దిక్కుమొక్కు లేని చివరిదశ ఉద్యమకాలం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన, అట్నుంచి పదేళ్ల ప్రగతి పాలన దాకా తాను ఎదుర్కొన్న కష్టాలను కేసీఆర్ ఈ సందర్భంగా కార్యకర్తలకు వివరించారు. ప్రస్తుత పరిస్థితి పెద్దదేమీ కాదన్నారు. ఆనాడు తెలంగాణను అష్ట దిగ్బంధనం చేసిన సమైక్యవాద శక్తులు, వారి మీడియాతో సహా సమస్త రంగాలు వాళ్ల రాసిందే రాత గీసిందే గీత అన్నట్లు నడిచేదని గుర్తుచేశారు. తెలంగాణ వ్యతిరేకతకు, అత్యంత శక్తివంతమైన ఆంధ్రా వ్యవస్థలను తట్టుకుంటూ, సమైక్యవాదానికి సింబాలిక్‌గా ఉన్న నాటి పాలకుడు చంద్రబాబును ఎదిరించి నిలవడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. అలాంటి సమైక్యవాద కుటిల వ్యవస్థలనే బద్దలుకొట్టి తెలంగాణను సాధించి కలబడి నిలబడిన తెలంగాణ సమాజం, భవిష్యత్తులో ఎలాంటి ప్రతిబంధక పరిస్థితులనైనా అధిగమిస్తుందని భరోసా వ్యక్తం చేశారు.

## ఆ రోజులు తిరిగి వస్తాయి

గెలుపు ఓటములకు అతీతంగా తెలంగాణ సమాజం మనకు ఎల్లవేళలా అండగా ఉందని, భవిష్యత్తులోనూ ఉంటుందన్నారు. శత్రువుల కుటిల యత్నాలను అధిగమిస్తూ అప్రతిహతంగా కొనసాగుతున్న బీఆర్ఎస్ విజయ ప్రస్థానంలో లోక్ సభ ఎన్నికల్లో ఓటమితో దిష్టి తీసినట్టయిందని, తిరిగి పునరుత్తేజంతో మరింతగా ప్రజాదరణను కూడగట్టాలని కేసీఆర్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నైజం మరోసారి అర్థమైన ప్రజలు, ఓటేసి పొరపాటు చేశామని భావిస్తున్నారని ఆయన అన్నారు. కేసీఆర్ మీద ద్వేషంతో, అసంబద్ధ ప్రకటనలతో ప్రజా ఆకాంక్షలకు విరుద్ధంగా నడస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలు తిరుగబడే రోజులు వస్తాయన్నారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతగాక పలురకాల జిమ్మిక్కులతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ పబ్బం గడుపుకుంటున్నదని దుయ్యబట్టారు. తెలంగాణలో మునుపెన్నడూ లేనివిధంగా ప్రశాంతమైన పాలన ద్వారా పదేళ్ల పాటు సంక్షేమం అభివృద్ధిని అందిస్తూ అన్ని రకాలుగా అండగా నిలబడ్డ బిఆర్ఎస్ పార్టీని తిరిగి తెలంగాణ సమాజం కోరుకుంటున్నదని కేసీఆర్ తెలిపారు. మరికొద్ది రోజుల్లోనే టార్చ్ లైట్ పట్టుకుని జనం వెతుకుకుంటూ బీఆర్ఎస్ పార్టీ కోసం వస్తారని కేసీఆర్ కార్యకర్తలతో అన్నారు. అప్పటి వరకు ఓపికతో ప్రజా సమస్యలపైన పోరాడుతూ వారికి అందుబాటులో ఉండాలని కార్యకర్తలకు కేసీఆర్ పిలుపునిచ్చారు.

## పిలిచినోళ్లు మాత్రమే రండి

బుధవారం నాడు ఎర్రవల్లి నివాసం లో తనను కలిసేందుకు వచ్చిన కార్యకర్తలు, నాయకులతో " నన్ను కలుద్దానికి పిలిచినోళ్లు పిలవనోళ్లు రోజూ వేలాదిమంది వస్తున్నారు. మీ అభిమానానికి థ్యాంక్స్. అయితే అంతమందితో ఐదారు గంటలపాటు నిలబడి ఫోటోలు దిగాలంటే కాలు విరిగిన నాకు ఇబ్బంది అవుతుంది. ఒక్క మనిషి వేలమందితో నిలబడి ఫోటోలు దిగితే ఎంత కష్టమో మీరే చెప్పండి. అందుకే సందర్శకులను ముందస్తు సమాచారం మేరకు మాత్రమే ఆహ్వానించాలనుకుంటున్నాం. వారానికి రెండు నియోజకవర్గాల పేర్లు ప్రకటిస్తాం. అప్పుడు మాత్రమే ఆ నియోజకవర్గాలకు చెందిన వాళ్లు రావాలి. అప్పుడు లొల్లి లేకుంట వాళ్లతో కడుపునిండ మాట్లాడుకుని పంపియ్యొచ్చు. మీరు నా మీద ఇంతగా చూపిస్తున్న అభిమానానికి మరోసారి మీకు పేరు పేరునా ధన్యవాదాలు " అంటూ కేసీఆర్ విజ్ఞప్తి చేశారు.

# మణిపూర్‌పై రాజకీయాలు ఆపండి

కేంద్రం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, హింసాత్మక ఘటనలు తగ్గుముఖం పట్టాయని అన్నారు. మణిపూర్‌లో జరిగిన హింసను కాంగ్రెస్ రాజకీయం చేయడం మానేయాలని మోదీ హితవు పలికారు. మణిపూర్ అంశంపై అగ్నికి ఆజ్యం పోయవద్దని ఆయన సూచించారు. 18వ లోక్‌సభ ఏర్పడిన తర్వాత మణిపూర్ హింసాత్మక ఘటనలపై ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారిగా స్పందించారు. మణిపూర్‌లో హింస తగ్గుతోందని, రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో పాఠశాలలు తిరిగి తెరుచుకున్నాయని ప్రధాని మోదీ అన్నారు. సంపూర్ణ శాంతి నెలకొల్పేందుకు కృషి చేస్తున్నామన్నారు. మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని పార్టీలతో చర్చలు జరుపుతున్నాయి.

## 11,000కు పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదు

ప్రధాని మోదీ మాట్లాడుతూ మణిపూర్‌లో సాధారణ పరిస్థితులను నెలకొల్పేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. 11,000 కంటే ఎక్కువ ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. 500 మందికి పైగా అరెస్టు అయ్యారు. ఈ రోజు మణిపూర్‌లోని చాలా ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, ఇతర సంస్థలు సాధారణ రోజుల మాదిరిగానే తెరుచుకుంటున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లో పరీక్షలు నిర్వహించినట్లే మణిపూర్‌లో కూడా పరీక్షలు నిర్వహించి చిన్నారుల భవిష్యత్ మనుగడకు సహకారం అందించామన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో దేశంలో ఇలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు రాష్ట్రపతి పాలనను విధించేవారని విమర్శలు గుప్పించారు. అయితే తాము మణిపూర్‌లో పరిస్థితిని చక్కదిద్దేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని మోదీ చెప్పుకొచ్చారు.

## గతంలో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

మణిపూర్‌లో హింసను ప్రేరేపించిన వారి గురించి కఠిన స్వరంతో హెచ్చరించారు ప్రధాని మోదీ మణిపూర్ అగ్నికి ఆజ్యం పోయడానికి ప్రయత్నిస్తున్న వారందరికీ ఆ పనులను తక్షణమే ఆపాలని హెచ్చరించారు. మణిపూర్ ప్రజలు వారిని తిరస్కరించే సమయం వస్తుందని అన్నారు. మణిపూర్‌కు సుదీర్ఘ సామాజిక పోరాట చరిత్ర ఉందని ఈ పోరాటాల కారణంగానే మణిపూర్ లాంటి చిన్న రాష్ట్రంలో 10 సార్లు రాష్ట్రపతి పాలన విధించాల్సి వచ్చిందన్న విషయాన్ని కాంగ్రెస్ ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. దాదాపు 30 ఏళ్ల నాటి హింసను ప్రస్తావిస్తూ, 1993లో కూడా ఇదే విధమైన హింసాకాండ కొనసాగిందని ప్రధాని మోదీ అన్నారు. పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడంలో సహాయం చేయాలనుకునే వారికి మద్దతు ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు మోదీ ప్రకటించారు.

## వారం రోజులు రాష్ట్రంలోనే అమిత్ షా

మణిపూర్‌లో హింస చెలరేగడంతో కేంద్ర హోంమంత్రి స్వయంగా చాలా రోజులు రాష్ట్రంలోనే ఉన్నారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వారంరోజులు అక్కడే ఉండి పరిస్థితులు చక్కదిద్దిన తర్వాతే తిరిగి వెళ్లారన్నారు. మణిపూర్‌లో వరద సంక్షోభం నుంచి తేరుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తోంది. నేడు ఎన్‌డిఆర్ఎఫ్‌కి చెందిన రెండు బృందాలు అక్కడికి చేరుకున్నాయని ప్రధాని అన్నారు. పరిస్థితిని అదుపులోకి తేవాలి కానీ, అగ్ని ఆజ్యం పోసి రాజకీయాలు చేయకూడదన్నారు.

# హథ్రాస్ ఘటన విచారణకు సిట్ నియామకం

అధికారులు ప్రాథమిక రిపోర్ట్‌ని సబ్మిట్ చేసినట్టు తెలిపారు. రిటైర్డ్ హైకోర్ట్ జడ్జ్ నేతృత్వంలో జ్యుడీషియల్ ఎంక్వైరీ చేపడతామని హామీ ఇచ్చారు. ఈ విషాదానికి కారణమైన నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు. భారతీయ న్యాయ సంహిత ప్రకారం నిర్వాహకులపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదైంది. అందులో భోలే బాబా సన్నిహితుడితో పాటు మరి కొంతమంది అనుచరుల పేర్లున్నాయి. ప్రభుత్వం నియమించిన ఈ విచారణ కమిటీలో కొందరు అధికారులతో పాటు పోలీసులూ సభ్యులుగా ఉంటారని యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. ఘటనా స్థలాన్నీ పరిశీలించిన యోగి ఆదిత్యనాథ్. ప్రమాదానికి కారణాలేంటో ఆరా తీశారు. ముగ్గురు మంత్రులు పూర్తిగా ఈ బాధ్యతలే తీసుకున్నారని వెల్లడించారు యోగి. సీనియర్ అధికారులతో పాటు పోలీస్ ఉన్నతాధికారులూ ఎప్పటికప్పుడు పరిస్థితులు ఆరా తీస్తున్నారని తెలిపారు. ఇదే సమయంలో ప్రతిపక్షాలపైనా తీవ్రంగా మండి పడ్డారు యోగి ఆదిత్యనాథ్. ఇలాంటి విషాదకరమైన ఘటనల్ని రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా పరిహారం ప్రకటించినట్టు యోగి వెల్లడించారు. ఈ ఘటనలో గాయపడ్డ చిన్నారులకు ముఖ్యమంత్రి బాల సేవ యోజన కింద ఉచిత విద్య అందిస్తామని తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు రూ.4 లక్షల పరిహారం, గాయపడ్డ వారికి రూ.లక్ష పరిహారం అందిస్తామని అన్నారు.

## తొక్కిసలాటపై స్పందించిన భోలేబాబా

హథ్రాస్ సత్సంగం తొక్కిసలాట ఘటనపై తొలిసారిగా భోలేబాబా అలియాస్ సాకర్ హరిబాబా స్పందించారు. మరణించిన వారికి బాబా సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. దీంతో పాటు తొక్కిసలాట జరగక ముందే అక్కడ నుంచి తాను వెళ్లిపోయానని స్పష్టం చేశారు.

ప్రమాదానికి కారణం నిర్వాహకులేనని ఆరోపించారు. హత్రాస్‌లో జరిగిన సంఘటన తర్వాత భోలే బాబా మంగళవారం అర్ధరాత్రి మైన్‌పురిలోని బిచ్వాన్ పట్టణంలోని ఆశ్రమానికి చేరుకున్నారు. అక్కడ ఆయనను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆ తర్వాత అక్కడ భారీగా పోలీసు బలగాలను మోహరించారు. సత్సంగంలో జరిగిన తొక్కిసలాటలో దాదాపు 121 మంది చనిపోయారు. వందలాది మంది గాయపడ్డారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఏపీ సింగ్‌ను తన లాయర్‌గా అధికారికంగా నియమించుకున్నట్లు బాబా లిఖితపూర్వకంగా ప్రకటన కూడా విడుదల చేశారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ గీతమ్మ నాగులుయాదవ్



గద్వాల(ప్రశ్నన్యూస్) పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డుకు చెందిన అయ్యప్ప డిజిటల్ సిద్దు అశ్విని కుమార్తె చైత్ర జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల నందు చిన్నారులకు వారి తల్లితండ్రులు వార్డ్ కౌన్సిలర్ గీతమ్మ నాగులుయాదవ్ చేతుల మీదుగా చిన్నారులకు నోట్ బుక్స్ పలకలు పెన్నులు పెన్సిల్ పంపిణి చేయడం జరిగింది ఈ సందర్భంగా కౌన్సిలర్ గీతమ్మ నాగులుయాదవ్ పాఠశాల ఉపాధ్యాయలు చిన్నారులు చైత్ర కీ జన్మదిన తెలుపుతూ నిండు నూరేళు ఆయురారోగ్యాలతోను వర్ధిల్లాలని దీవించడం జరిగిందిఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి వీరేష్ అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు బోయ జమ్మన్న రఘు వాల్మీకి నాయకులు మహేష్ నాయుడు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పోలవరం ప్రాజెక్టు సందర్శించిన కలెక్టర్ వెట్టి సెల్వి



పోలవరం (ప్రశ్న న్యూస్) పోలవరం ప్రాజెక్టు ను కలెక్టర్ వెట్టి సెల్వి బుధవారం సందర్శించారు. ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ నుండి వీక్షించారు. అనంతరం ప్రాజెక్ట్ సైట్ లో ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ మోడల్ గ్యాలరీని తిలకించారు. ప్రాజెక్ట్ నిర్మాణం తదితర అంశాలను ఈఈ వెంకటరమణ, అధికారులు కలెక్టర్ కు వివరించారు. అధికారులతో కలిసి ప్రాజెక్టును అక్కడ పనులను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ యం,సూర్య తేజ, జంగారెడ్డిగూడెం ఆర్డిఓ కే, అద్దయ్య, తాసిల్దార్ ప్రసాద్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# భూములు రిజిస్ట్రేషన్ ధరలు పెంచొద్దు

తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచితంగా

భూములను రిజిస్ట్రేషన్లు చేయాలే

కొమ్ముల ప్రవీణ్ రాజ్ తీన్మార్ మల్లన్న టీం

జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు



గద్వాల(ప్రశ్న న్యూస్) జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భాగంగా కొమ్ముల ప్రవీణ్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భూముల రేట్లు మరియు రిజిస్ట్రేషన్ రేట్లు పెంచాలని నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి కొమ్ముల ప్రవీణ్ రాజ్ లేఖ రాశారు ఆ లేఖలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దయచేసి భూముల రేట్లు మరియు రిజిస్ట్రేషన్ రేట్లు పెంచొద్దని పెంచడం ద్వారా నిరుపేదలు తీవ్రంగా నష్టపోతారని గత ప్రభుత్వం పరిపాలన చేసిన కేసీఆర్ గారి అమాంతంగా భూముల రేట్లు పెంచి పేదవారికి కాకుండా సినిమా వాళ్లకు,రాజకీయ నాయకులకు, ధనికులకు మేలు చేశారే తప్ప పేదవారికి ఎకరం భూమి కొనే అవకాశం కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు కాబట్టి భూముల రేట్లు రిజిస్ట్రేషన్ రేట్లు పెంచి ప్రజలను నష్టపరచోద్దని వారు ఇప్పటికే సమాజంలో చాలా వెనకబడి ఉన్నారని ఇప్పుడు మళ్లీ రిజిస్ట్రేషన్ రేట్లు భూముల రేట్లు పెంచడం ద్వారా వాళ్ళ జీవితాంతం ఒక ఎకరం కూడా కొని రిజిస్ట్రేషన్ చేసుకోక పోతారని కొమ్ముల ప్రవీణ్ రాజ్ అన్నారు అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచితంగా భూములను రిజిస్ట్రేషన్ చేయాలని కొమ్ముల ప్రవీణ్ డిమాండ్ చేశారు కాబట్టి మీరు పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని రిజిస్ట్రేషన్ మరియు భూముల ధరలను పెంచకుండగా పేద ప్రజలకు అండగా ఉండాలని పేద ప్రజల కోసం మీరు పని చేయాలని కొమ్ముల ప్రవీణ్ రాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నీల నరసింహులు తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు

# మృతి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



ధరూర్(ప్రశ్న న్యూస్) నెట్టెంపాడు ఉప సర్పంచ్ భర్త కురువ గోవిందు అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఆర్థిక సాయం అందజేశారు అదేవిధంగా నెట్టెంపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త హరిజన రంగప్ప మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఆర్థిక సాయం అందజేశారు ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు ఎంపీపీ విజయ్ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ఆలయం కమిటీ మాజీ చైర్మన్ వెంకటరామిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు బషీర్ తదితరులు పాల్గొన్నారు

# అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు

## తెలుగువీర లేవరా! దీక్ష పూని సాగరా!

దేశమాత స్వేచ్ఛ కోరి తిరుగుబాటు చేయరా! అని సినీ గేయ రచయిత పాటను రచించాడు. ఇలాంటి పాట పాడకపోయినా అల్లూరి సీతారామరాజు అచ్చం ఇదే భావజాలంతో మన్యం ప్రజలను చైతన్య పరిచి వారి హక్కులను వారికి తెలియజేసి..కోట్లాది దేశ ప్రజల్లో స్వాతంత్ర్యకాంక్షను రగిలించాడు. సాయుధ పోరాటంతోనే దేశానికి స్వాతంత్ర్యం వస్తుందనిప్రజల్లో నిద్రాణమై ఉన్న స్వాతంత్ర కాంక్షను మేల్కొలిపారు. వారే శ్రీ అల్లూరి సీతారామరాజు. వేల సంవత్సరాల నుంచి.. ఈ భూమిపై అనేకమంది జన్మించారు మరణించారు. అందులో కేవలం కొద్ది మంది మాత్రమే.. మనుషుల హృదయాల్లో చిరస్థాయిగా చిరంజీవులుగా మిగిలారు. కుటుంబం కంటే సమాజం ముఖ్యమని, ప్రాణం కంటే దేశం ముఖ్యమని వారి ప్రాణాలను తృణప్రాయంగా ఎంచి దేశం కోసం సునాయాసంగా వారి ప్రాణాలను సమర్పించారు. వారిలో ఒకరుగా మన్యం వీరుడు. విప్లవ జ్యోతి శ్రీ అల్లూరి సీతారామరాజు అని మనం తెలుసుకోవాలి. వారి యొక్క 127 జయంతి సందర్భంగా ఒకసారి స్మరించుకుందాం! అల్లూరి సీతారామరాజు విశాఖపట్నం జిల్లాలోని పాండ్రంగి గ్రామంలో 1897 జూలై 4వ తేదీన వెంకట్రామరాజు సూర్య నారాయణమ్మ దంపతులకు జన్మించారు. సీతారామరాజు యొక్క స్వస్థలం పశ్చిమగోదావరి జిల్లా మోగల్లు చిన్నప్పుడే తండ్రి వెంకట రామరాజు మరణించడంతో నిర్దష్టమైన ఆదాయం లేక సీతారామరాజు కుటుంబం ఎన్నో ఇబ్బందులకు గురి అయింది. సీతారామరాజు యుద్ధవిద్యల్లో, జ్యోతిష్య, ఆయుర్వేద శాస్త్రాలలో ప్రావీణ్యం సంపాదించారు. విశాఖపట్నం తూర్పుగోదావరి జిల్లాలలో గిరిజనుల జీవన విధానాన్ని అధ్యయనం చేసి వారు చెడు వ్యసనాలకు దూరమయ్యేటట్టుగా వారిని గుణపరిచారు. ఆనాటి బ్రిటిష్ పాలకులు గిరిజనులచే పని చేయించుకుని కూలి డబ్బులు ఇవ్వకుండా వేదించేవారు. వారు పండించిన పంటలకు కప్పం చెల్లించమని వారిని చిత్రహింసలు పెట్టేవారు. ఇదంతా గమనించిన రామరాజు సాయుధ పోరాటంతోనే వీరికి బుద్ధి చెప్పాలని భారతదేశానికి స్వాతంత్ర్యం సాయుధ పోరాటంతోనే సాధ్యమని భావించి అనేకమంది అనుచరులకు యుద్ధ ప్రావీణ్యతను అభ్యసింపజేసి చత్రపతి శివాజీ అనుసరించిన గెరిల్లా యుద్ధ పద్ధతులను వారికి నేర్పించాడు. ఫలానా చోట ఈరోజు దాడి చేస్తున్నానని చెప్పి సీతారామరాజు దాడులు చేసేవారు. దమ్ముంటే నన్ను పట్టుకోండి అంటూ బ్రిటిష్ వారికి సమయం స్థలం ముందుగానే చెప్పేవాడు ప్రజలు సీతారామరాజు యొక్క ధైర్యసాహసాలకు ఆశ్చర్యపడే వారు. అటవీ ప్రాంతం సమీపంలోని చింతపల్లి, రంపచోడవరం, కృష్ణ దేవి పేట మొదలగు పోలీస్ స్టేషన్లపై దాడులు చేసి తుపాకులను మందు గుండె సామగ్రిని ఎత్తుకుని పెళ్లేవారు. చివరకు కొయ్యూరు గ్రామ సమీపంలో ఒక పసుల కాపరి ఇచ్చిన సమాచారంతో రూథర్ ఫోర్డ్ యొక్క పోలీసు బలగం వారిని బందించి చెట్టుకు కట్టి ఎలాంటి విచారణ లేకుండానే తుపాకీతో వారిని నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపారు. తన కోసం ప్రజలను హింసిస్తున్నాని, ధనమాన ప్రాణాలను తీస్తున్నారని సీతారామరాజే పసుల కాపరి ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చారని చెప్తుంటారు. ఏది ఏమైనా



ప్రజల కోసం, దేశం కోసం ఓ మహోజ్వల కెరటం తుపాకీ తూటాలకు బలి అయ్యి భరతభూమి ఒడిలో నేలకు ఒరిగింది. వారు చూపించిన మార్గమే అనంతర కాలంలో ఎందరో స్వాతంత్ర సమరయోధులకు పూర్తిగా నిలిచింది. దాస్య శంఖలాలను విడిపించుకుని భరతమాత స్వేచ్ఛగా ఊపిరి తీసుకుంది.

జై అల్లూరి.. జై జై అల్లూరి.. భారత్ మాతాకి జై..

రచన : డాక్టర్ దాసి నాగరాజు ( ఎం.ఏబీ ఎం.ఫిల్ )
బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి

# పోలవరంలో సవాళ్లు.. పరిష్కరించదగ్గవే!

- అంతర్జాతీయ నిపుణుల ప్రాథమిక అంచనా
- సమగ్ర అధ్యయనం తర్వాతే తుది నిర్ణయాలని స్పష్టీకరణ

**అమరావతి** పోలవరం ప్రాజెక్టులో ప్రస్తుతం ఎదురైన సవాళ్లన్నీ పరిష్కరించదగ్గవేనని విదేశీ నిపుణులు ప్రాథమికంగా అభిప్రాయపడ్డారు. మొత్తం మీద సానుకూల వ్యాఖ్యలు చేసినప్పటికీ సమగ్ర అధ్యయనం తర్వాతే తుది నిర్ణయాలు వెల్లడిస్తామని స్పష్టం చేశారు. 'ఆయా అంశాలపై తలో అనుమానం ప్రస్తావిస్తున్నారు. ప్రాథమికంగా మా దృష్టికి వచ్చిన అంశాల ఆధారంగా అభిప్రాయాలు చెబుతున్నాం. ఇవి తుది నిర్ణయాలు కావు. మేం కొంత సమాచారం కోరాం. అవన్నీ మాకు ఇచ్చామని మీరు చెబుతున్నారు. ఆ నివేదికలను మేం అధ్యయనం చేయలేదు. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టులో క్షేత్రస్థాయి పరిస్థితులను మాత్రమే చూశాం. ఇందుకు సంబంధించి చేసిన పరీక్షల అధ్యయన నివేదికలను లోతుల్లోకి వెళ్లి పరిశీలిస్తాం. బుధవారం ప్రాథమికంగా కొన్ని అభిప్రాయాలు వెల్లడిస్తాం' అని విదేశీ నిపుణులు తేల్చిచెప్పారు. నేడు నిపుణుల ప్రజంటేషన్ : ఇంత వరకు పోలవరంలో అధికారులు ఇచ్చిన ప్రజంటేషన్‌ను నిపుణులు పరిశీలించారు. మంగళవారం రాత్రి, బుధవారం విదేశీ నిపుణులు అందుబాటులో ఉన్న పోలవరం నివేదికలన్నీ అధ్యయనం చేసి ఒక ప్రజంటేషన్ సిద్ధం చేయబోతున్నారు. బుధవారం కేంద్ర జలసంఘం ఛైర్మన్‌తో జరిగే వీడియో కాన్ఫరెన్స్‌లో దాన్ని సమర్పించి, వివరాలు తెలియజేయనున్నారు. తుది నిర్ణయాలు తీసుకునేందుకు ప్రస్తుతం చేసిన పరీక్షలు సరిపోతాయా, ఇంకా ఏమైనా అధ్యయనం చేయాల్సి ఉందా అన్నది తేల్చిచెప్పాలని కేంద్ర జలసంఘం డైరెక్టర్ ఇప్పటికే విదేశీ నిపుణులను కోరారు. నవంబరు వరకు గోదావరిలో వరద కాలమని, ఆ తర్వాత ప్రాజెక్టులో పనులు త్వరితగతిన చేయాలనుకుంటున్నామని, అందువల్ల అప్పటికి పరిష్కారాలు సిద్ధం చేస్తే పనులు వేగంగా ముందుకు తీసుకువెళ్లే ఆస్కారం ఉంటుందని కేంద్ర జలసంఘం ప్రతినిధులు కోరారు. బుధవారం తమ ప్రజంటేషన్‌లో ఈ అంశాలన్నీ ప్రస్తావిస్తామని- సత్వరమే ఎలా ముందుకెళ్లాలో తెలియజేస్తామని, తుది నివేదిక ఆ తర్వాత సమర్పిస్తామని విదేశీ నిపుణులు వెల్లడించారు. డయాఫ్రం వాల్‌పై భిన్న చర్చలు : పోలవరం సవాళ్లపై మంగళవారం పూర్తిస్థాయిలో చర్చలు జరిగాయి. ప్రాజెక్టులో వివిధ కట్టడాలు నిర్మించిన కంపెనీల ప్రతినిధులు, వారి నిపుణులు సంబంధిత నిర్మాణాలపై ప్రజంటేషన్ ఇచ్చారు. వాటిలో తలెత్తిన సమస్యలపై ఏం చేస్తున్నామో చెప్పారు. ఇదే పద్ధతిలో వెళ్లాలా, ఇంకేమైనా మార్పులు చేయాలా అని నిపుణులను అడిగారు. ప్రస్తుతమున్న డయాఫ్రం వాల్‌ను మరమ్మతు చేయవచ్చని డయాఫ్రం వాల్ సాంకేతికతపై అనుభవమున్న విదేశీ నిపుణుడు అభిప్రాయపడ్డారు. కెల్లర్, బావర్ కంపెనీ ప్రతినిధులు దాంతో విభేదించారు. కొత్త కట్టడం అవసరమని పేర్కొన్నారు. డ్యాం భద్రతా అంశాన్ని పరిశీలించే విదేశీ నిపుణుడు సైతం భద్రత అంశాలు లోతుగా పరిశీలించాలి కదా అని వ్యాఖ్యానించారు. ఎగువ కాఫర్ డ్యాం భద్రంగానే ఉందన్న నిపుణులు.. సీపేజీ సమస్య పరిష్కారానికి మార్గాలు సూచిస్తామని చెప్పారు. కొన్ని పర్మిబిలిటీ పరీక్షలకు సిఫార్సు చేశారు. ఆ ఫలితాలు చూసిన తర్వాత ఎలా ముందడుగు వేయాలో తెలియజేస్తామన్నారు. జెట్ గ్రౌటింగ్, వైబ్రో కాంపాక్షన్ పనులు, స్టోన్ కాలమ్స్ తదితర అంశాలపైనా చర్చ జరిగింది. ఎగువ కాఫర్ డ్యాం బాగానే ఉందని విదేశీ నిపుణులు అభిప్రాయపడ్డారు. ప్రధాన డ్యాం ప్రాంతంలో అగాధాలున్న చోట ఇసుక సాంద్రత పెంచే పనులు చేపట్టినా ఒక స్థాయి దాటి దిగువకు వెళ్లడం లేదని అధికారులు తెలియజేశారు. సమావేశంలో విదేశీ నిపుణులు డేవిడ్ బి పాల్, రిచర్డ్ డొన్నెల్లీ, గియాన్ ఫ్రాంకో డి సిస్కో, సీన్ హించ్‌బెర్గర్, రాష్ట్ర జలవనరులశాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఇంజినీర్ ఇన్ చీఫ్ నారాయణరెడ్డి, చీఫ్ ఇంజినీర్ నరసింహమూర్తి, పోలవరం అథారిటీ కార్యదర్శి రఘురామ్, సీఈ వెంకట సుబ్బయ్య, కేంద్ర జలసంఘం డిప్యూటీ డైరెక్టర్ అశ్వనీకుమార్ వర్మ, నిపుణులు విజయ్ శరణ్, గౌరవ్ తివారీ, అన్నెపు ప్రవీణ్, మనీష్ గుప్తా (సీఎస్ఎంఆర్ఎస్), బావర్, కెల్లర్, అఫ్రి, మేఘా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# టాలీవుడ్కు సీఎం రేవంత్ సూచన..

- స్పందించిన మోహన్ బాబు

**హైదరాబాద్** సైబర్ నేరాలు, డ్రగ్స్ కట్టడిపై తెలుగు చలన చిత్ర పరిశ్రమ అవగాహన కల్పించాలన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ సూచనలపై ప్రముఖ నటుడు మోహన్ బాబు స్పందించారు. ఈ మేరకు ఎక్స్లో ఆయన పోస్ట్ పెట్టారు. "తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్కు యువత బలి అవుతున్న విషయం గురించి మాట్లాడుతూ.. సినిమా నటీనటులను 1 లేదా 2 నిమిషాల నిడివిలో వీడియో చేసి, ప్రభుత్వానికి పంపమన్నారు. ఇంతకుముందే ఇటువంటి వీడియోలు కొన్ని చేశా. అయినా సీఎం ఆదేశం మేరకు సందేశాత్మకమైన కొన్ని వీడియోలు రూపొందించి, ఉడతా భక్తిగా సమాజానికి సేవ చేసుకుంటానని తెలియజేస్తున్నా" అని పేర్కొన్నారు. తన పోస్టులో రేవంత్, సీఎంఓ ఎక్స్ ఖాతాలను ట్యాగ్ చేశారు.

# నారాయణ్ ఖేడ్ చేరుకున్న పుణే ప్రమాద మృతదేహాలు

**సంగారెడ్డి** పుణే రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఐదుగురు యువకుల మృతదేహాలు నారాయణఖేడ్ చేరుకున్నాయి. ఫిరోజ్ మృతదేహం కంగ్టి, సయ్యద్ మృతదేహం హైదరాబాద్ కి తరలించారు. యువకుల మృతదేహాలు చూసి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

మంగళవారం పూణే లో రోడ్డు ప్రమాదంలో ఐదుగురు యువకులు మృతి చెందారు. గత నెల జూన్ 30న రాజస్థాన్ లోని అజ్మీర్ దర్గా దర్శనానికి కారులో ఆరుగురు స్నేహితులు వెళ్లారు. దర్శనం అనంతరం తిరిగివస్తుండగా భీగ్వాన్ వద్ద కారు టైరు పేలడంతో వాహనం బోల్తా కొట్టింది. ప్రమాదంలో ఫిరోజ్, మహబూబ్, రఫిక్, ఫిరోజ్, సయ్యద్ అమర్ మృతి చెందగా మరో యువకుడు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నాడు.

# సమస్యలు తీరుస్తాను.. కానీ కాస్త సమయం ఇవ్వండి

పిఠాపురం (ప్రశ్న న్యూస్) పిఠాపురం ప్రజలు తనకు ఇచ్చిన విజయంతో ఈ విషయాన్ని దేశం మొత్తం మాట్లాడుకుంటున్నారని పవన్ కల్యాణ్ అన్నారు. అందుకు చేతులెత్తి నమస్కరిస్తున్నానని డొక్కా సీతమ్మ స్ఫూర్తితో కష్టంలో ఉన్న ప్రతి మనిషికి అండగా ఉంటానని అన్నారు. అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వమని వైసీపీ నేతలు మాట్లాడారని అలాంటిది తనను పిఠాపురం ప్రజలు డిప్యూటీ సీఎంను చేశారని గుర్తు చేశారు. టీడీపీ నేత వర్మ కూడా ఇవే మాటలు అన్నారని, అవి నిజమయ్యాయని అన్నారు. పిఠాపురం పర్యటన సందర్భంగా పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం హోదాలో వారాహి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. తనను హోంశాఖ తీసుకోమని చాలా మంది చెప్పారని పవన్ కల్యాణ్ చెప్పారు. కానీ, గ్రామాల్లో ప్రజల కోసం తాను పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నానని అన్నారు. తనకు ఎలాంటి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పారు. పంచాయతీరాజ్ శాఖలో ప్రతి రూపాయి సద్వినియోగం కావాలని ప్రతి రూపాయిని అధికారులను లెక్కలు అడుగుతున్నట్లు చెప్పారు. పవన్ కల్యాణ్ అనే నేను అంటూ పిఠాపురం ప్రజల ముందు మరోసారి ప్రమాణం చేశారు. తాను హైదరాబాద్‌లో ఉంటానని ప్రచారం చేశారని అందుకే పిఠాపురంలో తాను మూడెకరాలు భూమి కొన్నట్లు చెప్పారు. దానికి రిజిస్ట్రేషన్ కూడా అయిందన్నారు.ఇప్పటికే ఏపీ ఆర్థిక లోటులో ఉందని దాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలని తాను, చంద్రబాబు ఆలోచిస్తున్నట్లు చెప్పారు. పిఠాపురం ప్రజల విజ్ఞప్తులను తీసుకోవడానికి ప్రత్యేకంగా సిబ్బందిని నియమించానని చెప్పారు. ప్రజల నుంచి వచ్చే ఏ వినతులైనా వారు స్వీకరిస్తారని అన్నారు. పిఠాపురంలోని శ్రీపాద వల్లభుడి సాక్షిగా మీకు రుణపడి ఉంటానని అన్నారు. పదవి ఉన్నా లేకున్నా నాలో ఎలాంటి మార్పు ఉండదని ఎప్పుడూ రాజాలాగే ఉంటానని అన్నారు. ఈ ఐదేళ్లలో అభివృద్ధి అంటే ఏంటో పిఠాపురం ప్రజలకు చూపిస్తానని పవన్ కల్యాణ్ అన్నారు. ఏపీలో గత అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన కొద్ది రోజుల నుంచి యువత ఎక్కువగా ఓ ట్రెండ్‌ను ఫాలో అవుతున్న సంగతి తెలిసిందే. బైక్‌లపై నంబర్ ప్లేటుకు బదులు "పిఠాపురం ఎమ్మెల్యే గారి తాలూకా" అంటూ రాయించుకొని తిరుగుతున్నారు. పవన్ కల్యాణ్ పై తమ అభిమానాన్ని చాటుకునేందుకు యువత పోటీ పడి మరీ తమ నెంబర్ ప్లేట్లు తీయించుకొని మరీ.. జనసేన ముద్రతో "పిఠాపురం ఎమ్మెల్యే గారి తాలూకా" అని తమ బైకలపై ఫిక్స్ చేయించుకున్నారు. ఈ ధోరణిపై తాజాగా పవన్ కల్యాణ్ సరదా వ్యాఖ్యలు చేశారు. దీని గురించి మాట్లాడుతూ ఎవరూ పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అని నంబర్ ప్లేట్ పెట్టుకోవద్దని కోరారు. వాహనానికి ఒరిజినల్ నంబర్ ప్లేట్ లేకుండా తిరిగితే పోలీసులు పట్టుకుంటారని.. అప్పుడు అది తనమీదికి వస్తుందని సరదాగా వ్యాఖ్యానించారు. ఈ "పిఠాపురం ఎమ్మెల్యే గారి తాలూకా" ప్లేట్స్‌తో వన్ వేలో వెళ్లి పోలీసులకు దొరికితే అప్పుడు పోలీసులు తనను పట్టుకుంటారని అన్నారు. కాబట్టి, యువత ఎవరైనా బైక్ రేసింగ్‌లు చేసుకోవాలనుకునే వారు తన రెండెకరాల స్థలంలో చేసుకోవచ్చని సూచించారు. కావాలంటే తన స్థలాన్ని రేసింగ్ లకు అనుకూలంగా మార్చుతానని చెప్పారు. అందరికి హెల్మెట్లు, సేఫ్ గార్డులు, ఇతర రక్షణ పరికరాలు కూడా అందుబాటులో ఉంచుతానని పవన్ కల్యాణ్ చెప్పారు. దీంతో అక్కడున్న జనం మొత్తం హోరెత్తేలా నినాదాలు చేశారు.

# జేఎన్టీయూ క్యాంపస్‌లో ఆకలికేకలు

**సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లా సుల్తాన్ పూర్ లోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థుల ఆకలి కేకలు వేస్తున్నారు. క్యాంపస్ లో ఫుడ్ సరిగా పెట్టడం లేదని విద్యార్థులు ధర్నాకు దిగారు.ఉదయం టిఫిన్ బాగోలేక రోజు పస్తులు ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. తరగతులు బహిష్కరించి ఆందోళన చేసారు. పెండింగ్ లో ఉన్న 70 లక్షల రూపాయలు పాత బకాయిలు చెల్లించడం లేదంటూ ఫుడ్ కాంట్రాక్టర్ చేతులెత్తేసాడని సమాచారం

# కోమటిరెడ్డికి మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు

**యాదాద్రి** భువనగిరి జిల్లా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావాలని కాంగ్రెస్ నేతలు యాదాద్రిలో పూజలు నిర్వహించారు. యాదగిరిగుట్ట వైకుంఠ ద్వారం వద్ద 1,116 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

# ఎస్సీ హాస్టల్లో విద్యార్థి మృతి

**సూర్యాపేట** సూర్యాపేట జిల్లా, ఆత్మకూరు మండల కేంద్రంలో విషాదం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సీ హాస్టల్లో అనుమానాస్పద స్థితిలో.. ఏడో తరగతి విద్యార్థి శ్యామ్ ప్రాణాలు కోల్పోయిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది.

ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించినట్లు తెలుస్తుంది. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సచివాలయంలో టైముకు రాని అధికారులు, సిబ్బంది

**హైదరాబాద్** సచివాలయం లో ఉన్నతాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించని వైనం బయటపడింది. ఉదయం 11 గంటలైనా ఆఫీసులకు రావడంలేదు.ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్ అండ్ బి సెక్షన్ లో ఆకస్మిక తనిఖీలు చేసారు. ఉద్యోగులు ఎవరు రాకపోవడంతో మంత్రి మండిపడ్డారు. మధ్యాహ్న రెండు గంటల పాటు లంచ్ బ్రేక్ తీసుకుంటున్నారు.

సాయంత్రం 4గంటలకే డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళ్తున్నారు. సాయంత్రం ఫిర్యాదులు చెప్పుకునేందుకు వస్తున్న జనాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.వారం రోజుల క్రితం మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా సచివాలయం ఉద్యోగుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. అయినా ఉద్యోగుల తీరు మారడంలేదు. మంత్రుల ఆకస్మిక తనిఖీలు సహితం లెక్కచేయడంలేదు.

# సీసీపీకి తెలియకుండానే

# అక్రమ నిర్మాణాలు జరుగుతాయా.?

- సిసిపి, ఏసీపీ లు అక్రమ నిర్మాణాలలో వాటాలు పంచుకుంటున్నారా?
- ఎమ్మెల్యే నిలదీసిన ఉప్పల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకటరమణకు స్థానచలం ఉండదా.?
- ఏసిపి వెంకటరమణా ఇచ్చిన పర్మిషన్ లపై విచారణ చేపట్టాలి.?
- ముఖ్యమంత్రి దగ్గర ఉన్న మున్సిపల్ శాఖలో ఇంత అవినీతా.?
- అవినీతి అక్రమాలను వెలికి తీయలేని జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగం







**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాదులో ఆదాయ వనరులు ఎక్కువగా ఉన్న టౌన్ ప్లానింగ్ అధికారులు తమకు తోచిన విధంగా వ్యవహరిస్తున్నారని, ఎవరి మాటలు కూడా లెక్కచేయకుండా తమకు కావలసిన వారికి వత్తాసు పలుకుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని మున్సిపల్ శాఖ మంత్రి గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండడం గ్రేట్ హైదరాబాద్ నగరవాసులకు శాపంగా మారిందా.? కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా మున్సిపల్ శాఖ మంత్రి గా ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పాలిస్తున్న జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ లోని ఉన్నతాధికారులకు కాస్తంత బరువు బాధ్యత కూడా తెలియకుండా పోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను కొనసాగింపు గా కాంగ్రెస్ ప్రభుత్వం తయారైందని టౌన్ ప్లానింగ్ వ్యవస్థ రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి నుంచి జిహెచ్ఎంసిలో టౌన్ ప్లానింగ్ అధికారులది ఆడిందే ఆటగా పాడిందే పాటగా అన్నట్టుగా తయారైందని వారి వ్యవహారం జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ లో హైదరాబాదులో 30 సర్కిలల్లో టౌన్ ప్లానింగ్ అధికారుల చేతివాటంతో, ప్రభుత్వం ఇచ్చే జీతాల కంటే, వారి అక్రమ సంపాదన 1000 రేట్లు ఎక్కువగా ఉంటుందని, అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన, సిటీ చీఫ్ ప్లానర్ అధికారి రాజేంద్రప్రసాద్ నాయక్ కు అక్రమ నిర్మాణాల గురించి తెలియదా.? అని ప్రశ్నిస్తున్నారు. సిటీ ప్లానర్ అనుమతి లేనిదే టౌన్ ప్లానింగ్ ఏసిపి అధికారులు, కిందిస్థాయి సిబ్బంది ఇంత అవినీతికి పాల్పడుతున్నారా.? అన్నది ఇప్పుడు అందరి మనసులో ఉన్న సందేహం. ఇన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే ఇంత అవినీతి దందా చేస్తుంటే సిసిపి వాటా ఎంత.? అని నగరవాసులు ప్రశ్నిస్తున్నారు.

## ఉప్పల్ సర్కిల్ ఏసిపి పై ఏసీబీ విచారణ చూపించండి

వివరాల్లోకి వెళితే ఉప్పల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ ఉప్పల్ సర్కిల్లో తనదైన శైలిలో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ తమకు అనుకూలంగా ఉన్న బడా బాబులకు వత్తాసు పలుకుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని సాక్షాత్తు ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఏసీపి వెంకటరమణ పై ఆరోపణలు చేశారంటే వెంకటరమణకు ఉప్పల్ సర్కిల్లో ఎంత మేరా ఆదాయం సమకూర్చుకుంటున్నారో అర్థమవుతుంది. ఉప్పల్ సర్కిల్లో అనుమతులు జి ప్లస్ టు తీసుకొని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి అధికారులకు కావలసిన వాటా ముట్ట చెప్తే అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఫిర్యాదు చేసిన, పత్రికలో కథనాలు వచ్చిన అటువైపు కూడా కన్నెత్తి చూడరని మాటవరసకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సామాన్య మధ్యతరగతి ప్రజలు 100 గజాల్లో జి ప్లస్ వన్ ఇల్లు కట్టుకుంటే హడావుడి చేసే టౌన్ ప్లానింగ్ సిబ్బంది, అధికారులు ఆ ఇంటి నిర్మాణం పనులను ఆపేసి తమకు కావలసిన మూటను ఇవ్వకపోతే నిర్మాణం జరగకుండా కూల్చివేస్తారని బడాబాబులు అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టిన కన్నెత్తి కూడా చూడరని సిటీ చీఫ్ ప్లానర్ రాజేంద్రప్రసాద్ నాయక్ ఉప్పల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకటరమణ మధ్య అక్రమ నిర్మాణాల ఒప్పందం ఏమైనా ఉన్నదా.? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఇద్దరి అధికారులపై ఏసీబీ విచారణ చేపించాలని ఉప్పల్ వాసులు కోరుతున్నారు.

## అవినీతికి ఓ కారణం జోనల్ కమీషనర్ల నిర్లక్ష్యం..

ఉప్పల్ సర్కిల్లో హబ్సిగూడ, రామంతపూర్, చిల్కానగర్, ఉప్పల్ డివిజన్లో, హెచ్ఎండిఏ ఉప్పల్ భగత్ లో అనుమతులు లేకుండా అనేక అక్రమ నిర్మాణాలు చేపట్టిన, కమర్షియల్ నిర్మాణాలు చేపట్టిన, ఉప్పల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది సెక్షన్ ఆఫీసర్లు ఏసీపీ అటువైపు కూడా చూడరని, బడా బాబులు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోరని ఆరోపణలు ఉన్నాయి. ఉప్పల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ గా వెంకటరమణ ఇక్కడికి వచ్చాక, అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, అక్రమ సంపాదనే టౌన్ ప్లానింగ్ అధికారులకు, చైన్ మాన్ లకు, కిందిస్థాయి సిబ్బందికి, అలవాటుగా మారిందని, ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్ కూడా ఎవరు వీరిని ప్రశ్నించకపోవడం చూస్తుంటే అధికారులకు సైతం ఉప్పల్ సర్కిల్లో జరిగే అక్రమ నిర్మాణాల్లో వాటా ఏమైనా అందుతుందా.? జోనల్ సి పి సైతం అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి టౌన్ ప్లానింగ్ ఏసిపి అధికారిపై ఆరోపణలు చేశారంటే, అధికారులు కిందిస్థాయి సిబ్బంది అక్రమ నిర్మాణాలు ఎలా ప్రోత్సహిస్తున్నారో అర్థమవుతుంది.

వీటిపై విచారణ చేపట్టాలని, అధికారులను, కిందిస్థాయి సిబ్బందిని టౌన్ ప్లానింగ్ సెక్షన్ నుంచి మార్చాలని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించిన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జిహెచ్ఎంసి కమిషనర్ కు సూచించినట్లు ప్రచారం జరుగుతుంది. గ్రేటర్ హైదరాబాదులో ఎక్కడ చూసినా టౌన్ ప్లానింగ్ సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్న విజిలెన్స్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ వారి పై చర్యలు తీసుకోకపోవడం వెనక అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# ప్రారంభం కాకుండానే

# కుప్పకూలిన వైకుంఠధామం

- అధికారుల నిర్లక్ష్యమా.?
- గుత్తేదార్ నిర్వాకమా?
- ప్రజల సొమ్ము బూడిద పాలు
- అధికారులను సస్పెండ్ చేయాలని గ్రామస్తులు డిమాండ్



వాజేడు (ప్రశ్న న్యూస్ )వాజేడు మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో 12 లక్షల వ్యయంతో 2019 సంవత్సరం నిర్మించిన వైకుంఠధామం చిన్న వర్షానికి కుప్పకూలిపోయింది ప్రతి గ్రామంలో స్మశాన వాటిక ఉండాలని సదుద్దేశంతో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రతి మనిషి తన ఆఖరి మజిలీ చేరుకోవాలంటే స్మశాన వాటికలో.మెరుగైనాసౌకర్యాలు ఉండా లని వైకుంఠధామం నిర్మించారు గత ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో గుత్తేదారు చేతివాటం అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు ఈ విషయంపై మండల పంచాయతీ ఆఫీసర్ శ్రీకాంత్ నాయుడు ని చరవాణిలో వివరణ కోరగా ఆ వైకుంఠధామ నిర్మాణం నా హయాంలో జరగలేదు గత అధికారి ఉన్నప్పుడు జరిగింది నాకు ఎటువంటి సంబంధం లేదని తెలియజేశారు ఇట్టి విషయాన్ని సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ కలుగజేసుకొని గుత్తేదారుపై కఠిన చర్యలు తీసుకొని బిల్లులు రికవరీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు

# విభజన చట్టంలో

# విలీన మండలాలు లేవు

- కుట్రపూరితంగా బిజెపి, బిఆర్ఎస్ ఏపీలో కలిపాయి
- ఈ మండలాల కోసం బిఆర్ఎస్ ఏనాడు పోరాడలేదు
- విలీన మండలాల కోసం హరీష్ రావు దీక్ష చేయాలి
- రైతురుణమాఫీపై ప్రశ్నించే అధికారం బిఆర్ఎస్‌కు లేదు
- అధిష్టానం ఆదేశాలతో మంత్రివర్గ విస్తరణ, పిసిసి చీఫ్ నియామకం
- మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ఏడు మండలాలు ఏపీలో విలీనం కావడానికి కారణం బీఆర్ఎస్సేనని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో ఏడు మండలాల విలీనం అంశం లేదన్నారు. బీఆర్ఎస్ వచ్చిన తర్వాతే ఏడు మండలాలు ఏపీలో కలిపారని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏడు మండలాల కోసం బీఆర్ఎస్ దీక్ష చేయాలన్నారు. హరీశ్ రావు టైంపాస్ మాటలు బంద్ చేయాలని కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ చేసిన తప్పులు చెయ్యబోమని చెప్పారు. గత పదేళ్ల పాలనలో ఏడు మండలాలను తిరిగి రప్పించే విషయంలో ఏనాడూ కెసిఆర్ కొట్లాడలేదని అన్నారు. ఏడు మండలాలు పోవడానికి కారణం బీఆర్ఎస్, బీజేపీనే అని వ్యాఖ్యలు చేశారు. ఏడు మండలాల కోసం బీఆర్ఎస్ దీక్ష చేయాలని డిమాండ్ చేశారు. విభజన చట్టంలో ఏడు మండలాల ప్రస్తావన లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఆర్డినెన్సుతో ఏడు మండలాలను ఏపీలో కలిపారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ విభజన సమయంలో ఈ అంశాలను తేలేదన్నారు. ఏడు మండలాల కోసం పోరాటం చేస్తానని అసెంబ్లీలో చెప్పిన కేసీఆర్ ఏమయ్యారని ప్రశ్నించారు. కేబినెట్ విస్తరణపై పూర్తిగా అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. పీసీసీ నూతన చీఫ్ విషయంలో కసరత్తు కొనసాగుతుందన్నారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని వెల్లడించారు. పదిహేనేండ్లు తామే అధికారంలో ఉంటామని చెపుతున్న కేసీఆర్‌వి కల్లిబొల్లి కబుర్లే అంటూ విమర్శించారు. ఏపీలో కలిపిని ఏడు మండలాలను వెనక్కి తీసుకొచ్చిన తర్వాతే ఇతర విభజన సమస్యలపై ముందుకెళ్లాలని..దిగువ సీలేరు ప్రాజెక్టు తెలంగాణకు దక్కేలా చూడాలిని హరీశ్ రావు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.. రైతు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని.. పుట్టింది బతకడానికి... చావడానికి కాదని అన్నారు. ఆత్మహత్య వెనుక ఎవరున్నారనే దర్యాప్తు కొనసాగుతోందన్నారు.భూ వివాదం కారణంగా ఆత్మహత్య చేసుకున్న రైతుకు న్యాయం చేస్తామని చెప్పారు. రైతు ఆత్మహత్యకు కారణమైన ఎవర్నీ వదిలిపెట్టబోమన్నారు. ఆత్మహత్య వెనక ఎవరున్నా విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు. హరీష్ రావు కల్లిబొల్లి మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్ తప్పిదాలు ఆయన్ని వెంటాడుతున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రుణమాఫీపై బీఆర్ఎస్ డ్రామాలు ఆపాలన్నారు. త్వరలోనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు. గత సర్కార్ లక్ష కూడా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. రుణమాఫీపై మాటతప్పేది లేదన్నారు. తాము ప్రజలకు జవాబుదారీగా ఉంటామన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. రైతు భరోసాపై కూడా కసరత్తు జరుగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని చెప్పారు. ప్రజలు కట్టిన ప్రతీ పైసా రాష్ట్రాభివృద్ధికే ఉపయోగిస్తామన్నారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, నిరుద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేస్తామని ఐదేళ్లు కాలయాపన చేసిన భారాస నేతలు మమ్మల్ని రుణమాఫీ ఎప్పుడు చేస్తారని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉంది. రైతు భరోసా మొత్తంతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఉన్నాం. ప్రజలు కట్టిన పన్నులు ఎక్కడా వృథాగా పోకూడదనే ప్రతి పైసా జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నాం. రైతు భరోసాపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీలో మా సొంత నిర్ణయాలు ఉండవు. అన్ని జిల్లాల్లో ప్రజలందరితో చర్చించిన తర్వాత ఓ నివేదిక తయారు చేస్తాం. దానిపై అసెంబ్లీలో చర్చ పెట్టిన తర్వాత విధివిధానాల ఖరారు ఉంటుంది. సంపద సృష్టించి ప్రజలకు పంచాలన్నదే మా ఆలోచన. రైతులు, పన్ను చెల్లింపుదారులు, మీడియా మిత్రులతో మాట్లాడి దీనిపై నిర్ణయం తీసుకుంటాం అని భట్టి తెలిపారు. ఇకపోతే తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీపై సర్వాత్ర ఆసక్తి నెలకొంది. ఈనెల 6వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశం కానున్నారు. అయితే గురుశిష్యులు భేటీ కాబోతున్నారంటూ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి గురుశిష్యులు కాదని.. సహచరులని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని రేవంత్ చాలాసార్లు చెప్పారన్నారు. చంద్రబాబు ఏపీ సీఎం, రేవంత్ తెలంగాణ సీఎం అని తేల్చిచెప్పారు. చంద్రబాబు, రేవంత్ గురుశిష్యులు అనే వారివి అవగాహనలేని మాటలని కొట్టిపారేశారు. పదేండ్ల పెండింగ్ సమస్యలను ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చిస్తారని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

# అధికారుల అవినీతి అక్రమాలను

# ప్రశ్నించిన ఉప్పల్ ఎమ్మెల్యే

- చాలావరకు అవినీతికి అక్రమాలకు వత్తాసు పలికే ఎమ్మెల్యే
- ఎమ్మెల్యేలు అవినీతి అధికారులను ప్రశ్నించడం ఇంతవరకు చూడలేదు
- బండారి లక్ష్మారెడ్డి నీ ప్రతి ఎమ్మెల్యే ఆదర్శం తీసుకోవాలి
- ఉప్పల్ నియోజకవర్గంలో అవినీతి అధికారుల గుండెల్లో గుబులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాదులో టౌన్ ప్లానింగ్ అధికారులు చేసినంత అవినీతి అక్రమాలు ఏ అధికారులు చేయరని ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే కానీ ప్రశ్నించే దమ్ము ధైర్యం సామాన్యులకు కానీ ప్రజా ప్రతినిధులకు ఉండదని ఉన్న కూడా అధికారులతో వాటాలు పంచుకునే ఎమ్మెల్యేలను అధికారులను చూసాము, అవినీతిమయమవుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రశ్నించిన దాఖలాలను ఎక్కడ చూడలేదన్న అపవాది ఉంది. కానీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తనదైన శైలిలో అవినీతి అక్రమాలపై ఉక్కు పాదం మోపడం ప్రారంభించారు ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే చేయని పని ఆయన చేస్తున్నారు అందుకోసమే ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు బీ ఎల్ ఆర్ ఇష్టపడతారు. ఉప్పల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకటరమణ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నాడని, అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నాడని మధ్యతరగతి ప్రజలు ఇంటి నిర్మాణాలు చేపడితే అనుమతులు లేవని చెప్పి ఆ ఇంటి పనులను ఆపివేయడం, బడా బాబులు అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపట్టిన అటువైపు కూడా ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది కన్నీటి చూడకపోవడం కూల్చివేతలు చేయకపోవడం పై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వానికి రావలసిన ఆదాయం గండి కొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు కాసులు కనపడితే అక్రమ నిర్మాణాలు కనపడవని, అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తూ అందినంత తమ జేబుల్లో వేసుకొని ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని టౌన్ ప్లానింగ్ ఏసిపి పై ఫిర్యాదులు ఉన్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని, పత్రికల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని దినపత్రికలో ప్రచురించిన చర్యలు తీసుకోలేదు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి సమస్యలను తీసుకపోవడంతో అధికారుల సమావేశాన్ని నిర్వహించి ఉప్పల్ సర్కిల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను తెలుసుకొని ప్రజలకు కావలసిన అవసరాలను అధికారులు తీర్చాలని ఎక్కడ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకునే బాధ్యత మనందరిపై ఉన్నదని అధికారులు అందరూ సమన్వయంతో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని అధికారులను హెచ్చరించారు.

టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకటరమణకు ఉప్పల్ సర్కిల్లో ప్రతి డివిజన్లో జరుగుతున్న, భగయత్ లో అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేకుండా కమర్షియల్ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనక అంతర్యం ఏమిటని, ప్రజలు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా, ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నాడని, ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని తమ చేబుల్లో వేసుకొని ప్రభుత్వానికి భారీగా గండి కొడుతున్నాడని, ఎవరు ఫోన్ చేసినా కూడా ఫోను ఎత్తకుండా సమాధానం చెప్పకుండా నోటీసులు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోవడం వెనకాల ఉప్పల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ కు అక్రమ నిర్మాణం దారులు వత్తాసు పలకడం వెనక కారణం ఏమిటని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్న వాటిపై చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉంటూ అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతుంటే ఇక్కడ ఎవరూ చూస్తూ ఊరుకోరని ఏసిపి వెంకటరమణ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకోకుండా పోవడం, రాజకీయ నాయకుల ప్రలోభాలకు తలొగ్గి టౌన్ ప్లానింగ్ అధికారులు వత్తాసు పలకడం, కాప్రా సర్కిల్లో అక్రమ నిర్మాణాలకు కొదవలేదని, ఉప్పల్ సర్కిల్లో కంటే కాప్రా సర్కిల్లో అక్రమ నిర్మాణాలు ఎక్కువగా జరుగుతున్నాయని కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులపై ఎమ్మెల్యే ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.? ఉప్పల్ నియోజకవర్గంలో అక్రమ నిర్మాణాలకు జరగకుండా అధికారులకు ఎమ్మెల్యే ఎలాంటి ఆదేశాలు ఇస్తారో, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588